# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499

GST No:-37ACDFM5465G1Z1





ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 14 | సంచిక : 252 | సోమవారం 08 -09 -2025 | పేజీలు : 12 | వెల-3





సిట్ విచారణలో కొత్త కొత్త పేర్లు తెరపైకి

ఉత్తరాంధ్ర కీలకనేత మేనల్లుడికి కోట్లలో సొమ్ము

'గోదావరి'లో మాజీ మంత్రికీ భారీగానే

గుంటూరు జిల్లాలో మాజీ మంత్రికి వాటాలు

ఉమ్మడి అనంత పురం జిల్లాలో మాజీ ఎమ్మెల్యేకూ

విజయానంద రెడ్డి విచారణలో కీలక ఆధారాలు

మద్యం సరఫరా నుంచి అట్ట పెట్టెల వరకూ

హోలో గ్రామ్‌లోనూ కమీషన్లు

వీరితో పాటు మరికొందరు నేతలూ దందాలు

త్వరలో వైసీపీ నేతలకు నోటీసులిచ్చే అవకాశం

# తినోళ్లకు తిన్నంత

తిన్నోళ్లకు తిన్నంత! దోచుకున్నోళ్లకు దోచుకున్నంత! తిలాపాపం తలా పిడికెడు అన్నట్టుగా... గత జగన్ ప్రభుత్వంలో రూ.3,500 కోట్ల లిక్కర్ స్కామ్‌లో ఎందరో వైసీపీ నేతలు దోపిడీ చేశారు. ప్రత్యేక దర్యాప్తు బృందం విచారణలో వైసీపీ నేతల బాగోతాలు ఒక్కొక్కటిగా బయటికి వస్తున్నాయి. లిక్కర్ స్కామ్‌లో కీలక నిందితుడుగా ఉన్న వైసీపీ మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి వ్యాపార భాగస్వామి విజయానంద రెడ్డి(ఎర్రచందనం స్మగ్లర్)ని ఇటీవల సిట్ అధికారులు విచారించారు. వైసీపీ తరఫున విజయానంద రెడ్డి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసిన చిత్తూరులోని ఆయన కాంప్లెక్స్‌లో సోదాలు చేపట్టినప్పుడు అత్యంత కీలకమైన డేటా అధికారులకు లభించింది. అందులో ఎవరెవరికి ఎంత ముడుపులు ఇచ్చారనే వివరాలు ఉన్నాయి. మరింత లోతుగా ఆరా తీసిన సిట్ అధికారులు పలువురి పేర్లు గుర్తించారు.

-మిగతా 2లో



కోయంబత్తూరు పారిశ్రామికవేత్తలతో

## మంత్రి లోకేశ్ భేటీ

కోయంబత్తూరులో పర్యటించిన మంత్రి నారా లోకేశ్

స్థానిక పారిశ్రామికవేత్తలతో ప్రత్యేక సమావేశం

ఏపీలో పెట్టుబడులు పెట్టాలంటూ ఆహ్వానం

పరిశ్రమలకు సింగిల్ విండో అనుమతుల హామీ

లాజిస్టిక్స్ హబ్‌గా అభివృద్ధి చెందుతున్న ఆంధ్రప్రదేశ్

డీపీఆర్‌తో వస్తే చాలు.. మిగతా బాధ్యత ప్రభుత్వానిదేనని వెల్లడి

వివరాలు 2లో

## కర్ణాటకలోని శ్రీ ఆదిచుంచనగిరి క్షేత్రాన్ని సందర్శించిన మంత్రి నారా లోకేశ్..



2లో

## సూపర్ సిక్స్-సూపర్ హిట్...

అనంతపురంలో ఎన్డీఏ కూటమి తొలి ఉమ్మడి బహిరంగ సభ

ఈ నెల 10న 'సూపర్ సిక్స్-సూపర్ హిట్' పేరుతో కార్యక్రమం

హాజరుకానున్న సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్

15 నెలల పాలన విజయాలను ప్రజలకు వివరించేలా ఏర్పాట్లు

అధికారంలోకి వచ్చాక మూడు పార్టీల మొదటి ఉమ్మడి సభ

రాష్ట్రవ్యాప్తంగా తరలిరానున్న కూటమి శ్రేణులు

-మిగతా 2లో



ఆంధ్రప్రదేశ్‌లో అధికారంలోకి వచ్చిన తర్వాత ఎన్డీఏ కూటమిలోని తెలుగుదేశం, జనసేన, బీజేపీ పార్టీలు తొలిసారిగా ఉమ్మడి బహిరంగ సభను నిర్వహించబోతున్నాయి. ఎన్నికల హామీ అయిన 'సూపర్ సిక్స్' పథకాల అమలు విజయవంతం కావడంతో, ఈ విజయాన్ని ప్రజలతో పంచుకునేందుకు భారీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టాయి. ఈ సభకు అనంతపురం వేదిక కానుంది. ఈ నెల 10వ తేదీన మధ్యాహ్నం 3 గంటలకు అనంతపురంలోని ఇంద్రప్రస్థనగర్‌లో 'సూపర్ సిక్స్-సూపర్ హిట్' పేరుతో ఈ సభను నిర్వహించనున్నారు. 2024 ఎన్నికల్లో అఖండ విజయం సాధించి, ప్రభుత్వం ఏర్పాటు చేసిన 15 నెలల తర్వాత కూటమిలోని మూడు పార్టీలు కలిసి నిర్వహిస్తున్న తొలి ఉమ్మడి సభ ఇదే కావడంతో దీనికి రాజకీయంగా ప్రాధాన్యత ఏర్పడింది. ఈ సభకు ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మంత్రులు నారా లోకేశ్, సత్యకుమార్ తో పాటు బీజేపీ రాష్ట్ర చీఫ్ పీవీఎన్

ఉపరాష్ట్రపతి ఎన్నికల నేపథ్యంలో

## 'విందు' రాజకీయాలు!



సెప్టెంబర్ 9న ఉపరాష్ట్రపతి పదవికి ఎన్నిక

ఎన్డీఏ నుంచి రాధాకృష్ణన్ విపక్షాల నుంచి జస్టిస్ సుదర్శన్ రెడ్డి పోటీ

సోమవారం నాడు ఇండియా కూటమి ఎంపీలకు కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే విందు

విపక్ష అభ్యర్థి జస్టిస్ సుదర్శన్ రెడ్డికి మద్దతు ప్రకటించిన ఎంఐఎం అధినేత ఒవైసీ

జగ్‌దీప్ ధన్‌ఖడ్ రాజీనామాతో ఖాళీ అయిన ఉపరాష్ట్రపతి పదవి

2లో

ఉపరాష్ట్రపతి ఎన్నికకు సమయం దగ్గరపడటంతో దేశ రాజధాని ఢిల్లీలో రాజకీయ వేడి తారాస్థాయికి చేరింది. సెప్టెంబర్ 9న జరగనున్న ఈ ఎన్నికల్లో అధికార ఎన్డీఏ, విపక్ష ఇండియా కూటముల మధ్య హోరాహోరీ పోరుకు రంగం సిద్ధమైంది. విపక్షాల ఉమ్మడి అభ్యర్థిగా హైదరాబాద్‌కు చెందిన సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ బి. సుదర్శన్ రెడ్డి బరిలో ఉండటం తెలుగు రాష్ట్రాల్లో ఆసక్తిని రేకెత్తిస్తోంది.ఎన్నికల ముందు తమ అభ్యర్థులకు మద్దతు కూడగట్టేందుకు,

## విశాఖలో ఈస్ట్ ఇండియా పెట్రోల్ కంపెనీపై పిడుగు

పెట్రోల్ ఫిల్టర్ ట్యాంక్‌పై పిడుగు పడటంతో చెలరేగిన మంటలు

హుటాహుటిన రంగంలోకి దిగి మంటలను ఆర్పివేసిన ఫైర్ సిబ్బంది

పరిస్థితిపై స్పందించిన హోం మంత్రి అనిత

2లో



ఆంధ్రజ్యోతి చదువుతున్నానని

## నాడు పింఛన్ రద్దు



2లో

## ఇది ప్రభుత్వ హత్యే: పారిశుద్ధ్య కార్మికుడి మృతిపై కేటీఆర్ ఫైర్



ములుగులో పారిశుద్ధ్య కార్మికుడు ఆత్మహత్య

ఇది ముమ్మాటికీ ప్రభుత్వ హత్యేనని కేటీఆర్ తీవ్ర విమర్శ

సీఎం రేవంత్, మంత్రి సీతక్క నైతిక బాధ్యత వహించాలని డిమాండ్

మృతుడి కుటుంబానికి రూ. 50 లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలన్న కేటీఆర్

ప్రమాదంగా చిత్రీకరించే ప్రయత్నంపై కేటీఆర్ తీవ్ర ఆగ్రహం

బాధిత కుటుంబాన్ని ఫోన్‌లో పరామర్శించి, అండగా ఉంటామని హామీ

2లో

## సీఎం రేవంత్‌పై బీజేపీ పరువు నష్టం కేసు



2లో

# తినోళ్లకు తిన్నంత

అత్యంత విశ్వసనీయ సమాచారం మేరకు.. ఉత్తరాంధ్ర జిల్లాల్లో వైసీపీ కీలక నేత మేనల్లుడికి భారీగా ముడుపులు అందినట్లు తెలుస్తోంది. వైసీపీ గౌరవాధ్యక్షురాలిగా ఉన్న విజయమ్మను పార్టీ నుంచి జగన్ శాశ్వతంగా సాగనంపిన రోజున గుంటూరు జిల్లాలో జరిగిన ఆ పార్టీ ప్లీనరీకి చేసిన ఖర్చుకు ప్రతిఫలంగా ఈ ముడుపులు ఇచ్చినట్లు సమాచారం. మద్యం సరఫరాదారుల నుంచి కోట్లాది రూపాయలు ఇప్పించినట్లు తెలిసింది. గోదావరి జిల్లాల్లోఒక మాజీ మంత్రికి కూడా భారీగా ముడుపులు చేరినట్లు సిట్ వర్గాలు గుర్తించాయి. రెండేళ్లకు పైగా మంత్రిగా పనిచేసిన ఆ నేత లిక్కర్ సొమ్ములు తీసుకున్నట్లు పూర్తిస్థాయిలో ఆధారాలు ఉన్నట్లు తెలుస్తోంది. గుంటూరు జిల్లాలో ఓ మాజీ మంత్రికి కూడా లిక్కర్ ముడుపులు చేరినట్లు సమాచారం. ఎప్పుడూ వివాదాల్లో ఉండే ఆ మాజీ మంత్రిపై ఇప్పటికే అవినీతి వ్యవహారాలు వెలుగులోకి వచ్చాయి. ఇక ఉమ్మడి అనంతపురం జిల్లాకు చెందిన ఓ మాజీ ఎమ్మెల్యేకు కూడా భారీగానే లిక్కర్ సొమ్ములు చేరినట్లు దర్యాప్తు బృందాలు ఆధారాలు సేకరించాయి. ఆ నాయకుడు లిక్కర్ ముడుపులు పేకాట డెన్‌లో తీసుకున్నట్లు తెలిసింది. ఇలా కూడా తీసుకుంటారా అంటూ అధికారులు ఆశ్చర్యపోతున్నారు. దేన్నీ వదల్లేదు మద్యం ఉత్పత్తిదారుల నుంచి ముఖ్యనేత వేల కోట్లు తీసుకుంటే.. ఆ మద్యాన్ని వైన్ షాపులకు తరలించిన ట్రాన్స్‌పోర్టర్ల నుంచి కింది స్థాయి నేతలు దండుకున్నారు. సీసా మూతలపై వేసే హోలో గ్రామ్ నుంచి ఖాళీ సీసాల విక్రయం వరకూ దేన్నీ వదల్లేదు. ఆఖరికి అట్టపెట్టెలు సైతం విక్రయించుకుని సొమ్ము చేసుకున్నారు. ఇంకా కొంతమంది వైసీపీ నేతలూ ప్రతి నెలా ముడుపులు వసూలు చేసినట్లు తెలుస్తోంది. ఎవరెవరి నుంచి ఎవరెవరు ఎంత మేరకు తీసుకున్నారనే దానిపై సిట్ అధికారులు పూర్తి వివరాలు రాబడుతున్నారు. పూర్తి ఆధారాలు లభించాక ఆయా నాయకులకు నోటీసులిచ్చి విచారించే అవకాశముంది. ముడుపులు చెల్లించుకున్న ప్రతి ఏజెన్సీ నిర్వాహకులు వాసుదేవ రెడ్డి(ఏ-2) సూచన, సిఫారసు మేరకే ఇచ్చినట్లు చెప్పడంతో ఆయన్ను కూడా పిలిపించే అవకాశాలు కనిపిస్తున్నాయి. లిక్కర్ స్కామ్‌లో తాడేపల్లి ప్యాలెసతో పాటు కొందరు వైసీపీ ముఖ్యనేతలు, వారి అనుచరులు, అధికారుల పాత్ర ఉన్నట్టు సిట్ విచారణలో ఇప్పటికే గుర్తించారు. లిక్కర్ ముడుపులు దాచిన డెన్‌లు గుర్తించడంతో పాటు కోట్లాది రూపాయల సొమ్మును స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసులో కీలకమైన నిందితులను అరెస్ట్ చేశారు. వీరిలో వైసీపీ నేతలు, మాజీ అధికారులు ఉన్నారు.

**మాజీ మంత్రికి ప్రతి నెలా 50 లక్షలు** మద్యం వ్యవహారాలతో సంబంధం ఉన్న ఒక మాజీ మంత్రి ప్రతి నెలా రూ.50 లక్షలు లిక్కర్ మాఫియా నుంచి తీసుకున్నట్లు ఇప్పటికే సిట్ విచారణలో తేలింది. పేరుకే మంత్రి అయినా తాను ఏమీ మాట్లాడకుండా ఉండేందుకు ఒక పెద్దరెడ్డి అలా ఇప్పించినట్లు సమాచారం. ఇటీవల ఆయన్ను విచారించిన సిట్ అధికారులు ఈ విషయాన్ని కూపీ లాగినట్లు తెలుస్తోంది. ఆయన్ను సాక్షిగా పరిగణిస్తారా? లేక నిందితుల జాబితాలో చేరుస్తారా? అనేదానిపై స్పష్టత రావాల్సి ఉంది.

**వైసీపీ అభ్యర్థులకు లిక్కర్ సొమ్ము** ఎన్నికల్లో ఎలాగైనా గెలవాలని ఓట్లు కొనేందుకు రాష్ట్రవ్యాప్తంగా పలువురు వైసీపీ అభ్యర్థులకు లిక్కర్ ముడుపులు అందజేశారు. ఎక్కువగా ప్రకాశం, నెల్లూరు, చిత్తూరు జిల్లాల్లోని అభ్యర్థులకు పార్టీ ప్రధాన కార్యదర్శి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ద్వారా సుమారు 200 కోట్ల రూపాయల వరకూ చేరిందని సిట్ అనుమానిస్తోంది. చిల్లకల్లు పోలీసులకు పట్టుబడిన రూ.8.37 కోట్ల సొమ్ముతో పాటు సుమారు 40 మందికి పైగా అభ్యర్థుల వివరాలు సిట్ సేకరించింది. వారిలో కొందరిని ఇప్పటికే ప్రశ్నించగా... 'అన్ని రాజకీయ పార్టీల్లానే మాకు కూడా పార్టీ ఎన్నికల ఫండ్ పంపిందనుకున్నాం. అది లిక్కర్ సొమ్ము అని మాకెలా తెలుస్తుంది' అంటూ నెల్లూరు జిల్లాకు చెందిన ఒక ఎమ్మెల్యే అభ్యర్థి ఎదురు ప్రశ్నిస్తూనే అంగీకరించినట్లు తెలుస్తోంది. ఇక లిక్కర్ స్కామ్‌లో నిందితుడిగా ఉన్న వైసీపీ ఎంపీ మిథున్ రెడ్డి కూడా ఆ పార్టీ నేతలకు ముడుపులు ఇప్పించడంలో చక్రం తిప్పినట్లు తెలుస్తోంది. రాయలసీమతో పాటు గోదావరి జిల్లాల్లోనూ పార్టీపై పట్టున్న మిథున్ రెడ్డి అభ్యర్థుల ఎంపికలో కీలకంగా వ్యవహరించారు. 2019 ఎన్నికల సమయంలోనే ఆయన పొరుగు రాష్ట్రం తెలంగాణలో కీలక నేత నుంచి భారీగా డబ్బులు తీసుకొచ్చి రాయలసీమలో వైసీపీ అభ్యర్థులకు పంచినట్లు ఆరోపణలున్నాయి. 2024 ఎన్నికల సమయంలోనూ మద్యం ముడుపుల సొమ్మును గోదావరి జిల్లాల్లోని కొందరు అభ్యర్థులతో పాటు రాయలసీమ జిల్లాల్లోనూ మరికొందరికి అందజేసినట్లు తెలుస్తోంది. లిక్కర్ స్కామ్‌లో ఇప్పటికే అరెస్టై రాజమండ్రి సెంట్రల్ జైలులో ఉన్న ఆయన ఐదు రోజుల మధ్యంతర బెయిల్ పొందారు.

## కర్ణాటకలోని శ్రీ ఆదిచుంచనగిరి క్షేత్రాన్ని సందర్శించిన మంత్రి నారా లోకేశ్..





**పీఠాధిపతి నిర్మలానందనాథ మహాస్వామిజీతో లోకేశ్ ప్రత్యేక భేటీ**
**మఠం ఆధ్వర్యంలో నడుస్తున్న సేవా కార్యక్రమాలపై ఆరా పేద విద్యార్థులకు ఉచిత విద్యనందించే సంవిత్ పాఠశాలల గురించి ఆసక్తి**
**ఏపీలోనూ సంవిత్ స్కూల్ ఏర్పాటు చేయాలని లోకేశ్ విజ్ఞప్తి**
**మంత్రి అభ్యర్థనకు సానుకూలంగా స్పందించి అంగీకరించిన పీఠాధిపతి**

ఏపీ విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ నేడు కర?టక రాష్ట్రం మాండ్య జిల్లా నాగమంగల తాలూకాలోని ప్రముఖ సామాజిక, ఆధ్యాత్మిక కేంద్రం శ్రీ ఆదిచుంచనగిరి మహాసంస్థాన మఠాన్ని సందర్శించారు. 18 వందల ఏళ్ల చరిత్ర కలిగిన ఈ మఠం జ్ఞానానికి, భక్తికి, సేవకు చిహ్నం. ఈ సందఠరేగా క్షేత్రంలోని శ్రీ కాలభైరవేశ్వర స్వామివారిని దర్శించుకుని మంత్రి నారా లోకేశ్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం శ్రీ ఆదిచుంచనగిరి మహాసంస్థాన మఠం చేపడుతున్న వివిధ సేవా, ఆధ్యాత్మిక కార్యక్రమాలను ఆసక్తిగా పరిశీలించారు. ఈ సందఠరేగా, మఠం 72వ పీఠాధిపతి జగద్గురు శ్రీ నిర్మలానందనాథ మహాస్వామిజీ ఆశీర్వాదం పొందారు. మఠం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పాఠశాలలు, మెడికల్ కాలేజ్, హాస్పిటల్, యూనివర్సిటీని మంత్రి నారా లోకేశ్ సందర్శించారు. అనంతరం మఠం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సంవిత్ పాఠశాలల గురించి ప్రత్యేకంగా అడిగితెలుసుకున్నారు. పేద విద్యార్థులకు ఎటువంటి ఖర్చు లేకుండా 6వ తరగతి నుండి ఇంటర్ వరకూ అన్ని వసతులతో కూడిన విద్యను అందిస్తున్నాం అని మఠం నిర్వాహకులు తెలిపారు. అంతేకాకుండా ఇంటర్ పూర్తయిన తరువాత ఏ రాష్ట్రంలో డిగ్రీ చదవాలి అనుకున్నా మఠం ఆర్థిక సహాయం అందిస్తుంది అని తెలిపారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ లో పేద విద్యార్థులకు ఉపయోగపడేలా సంవిత్ పాఠశాల ప్రారంభించాలని మంత్రి నారా లోకేశ్ కోరగా పీఠాధిపతి జగద్గురు శ్రీ నిర్మలానందనాథ మహాస్వామిజీ అందుకు అంగీకరించారు.



## ఆంధ్రజ్యోతి చదువుతున్నానని నాడు పింఛన్ రద్దు

**పునరుద్ధరించాలని పుంగనూరు వృద్ధుడి విన్నపం**

'తాను ఆంధ్రజ్యోతి దిన పత్రిక కొని చదువుతున్నానన్న అక్కసుతో గత ప్రభుత్వంలో తనకు వస్తున్న వృద్ధాప్య పింఛను రద్దు చేశార'ని ఆదివారం పుంగనూరుకు చెందిన ఎ.రాచప్పశెట్టి అనే వృద్ధుడు ఆవేదన వ్యక్తం చేశారు. పుంగనూరు ఉర్దూ హైస్కూల్ సమీపంలోని కేకే వీధికి చెందిన ఎ.వీరప్పశెట్టి కుమారుడు ఎ.రాచప్పశెట్టి 1954 జనవరి 11న జన్మించారు. ఈయనకు గతంలో రేషన్‌కార్డు ఉండగా గత వైసీపీ ప్రభుత్వం వృద్ధాప్య పింఛను (ఐడీ నంబరు 110995129) మంజూరు చేసింది. 2020 ఆగస్టు వరకు నెలకు రూ.2250 చొప్పున పింఛన్ మొత్తాన్ని ఆ ప్రాంత వలంటీరు సుమ అందజేశారు. అయితే ఆ తర్వాత.. తాను ఆంధ్రజ్యోతి దిన పత్రిక చదువుతుండగా వైసీపీకి చెందిన కొంతమంది వ్యక్తులు చూశారని, 'సాక్షి' పత్రిక కాకుండా 'ఆంధ్రజ్యోతి' చదువుతావా' అంటూ వెళ్లి అన్యాయంగా వృద్ధాప్య పింఛను రద్దు చేయించారని వాపోయారు. 71 ఏళ్ల వయసులో ఆర్థికంగా ఇబ్బంది పడుతున్నానని, రద్దు చేసిన వృద్ధాప్య పింఛను తిరిగి ఇప్పించాలని ఐదేళ్లుగా పలుమార్లు అధికారులకు అర్జీలు ఇచ్చినా ఫలితం దక్కలేదని రాచప్పశెట్టి ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తనకు పింఛను మంజూరు చేయాలని కోరుతున్నారు.

## పోరాటాలతో హక్కులు సాధిస్తాం



పోరాటాల ద్వారా కార్మిక, కర్షకుల హక్కు లు సాధిస్తామని సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సీహెచ్ నరసింగరావు స్పష్టం చేశారు. రాజాంలో ఆదివారం ప్రారంభమైన సీఐటీయూ 11వ జిల్లా మహాసభల ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక, కర్షక, ఉద్యోగ, ఉపాధ్యాయ వర్గాలకు వ్యతిరేకంగా పనిచేస్తున్నాయని ఆరోపించారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, రూ.26వేలు కనీసవేతనంగా ఇవ్వాలని, అవుసోర్సింగ్ కార్మికుల్ని పర్మినెంట్ చేయాలని, అంగన్‌వాడీ, ఆశ, మధ్యాహ్న భోజన పథక నిర్వాహకులను నాలుగో తరగతి ఉద్యోగులుగా గుర్తించాలని ఆయన డిమాండ్ చేశారు. అంతకు ముందు బస్టాండ్ నుంచి చీపురుపల్లి రోడ్డులోని సభా ప్రాంగణం వరకూ పెద్దసంఖ్యలో ర్యాలీ నిర్వహించారు. సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు శంకర్రావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సంఘ నాయకులు సుబ్బ రావమ్మ, సురేష్‌తో పాటు జిల్లా నలుమూలల నుంచి కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆలయాలు మూసివేత



జిల్లాలోని ప్రముఖ ఆలయాలు ఆదివారం మధ్యాహ్నం నుంచి మూతపడ్డాయి. రాత్రికి సంపూర? చంద్రగ్రహణం ఉండడంతో అర్చకులు ఆలయాలను తాత్కాలికంగా మూసివేశారు. మళ్లీ సోమవారం తెల్లవారుజామున వేదపండితులు, అర్చకులు సంప్రోక్షణ కార్యక్రమాలు నిర్వహించిన అనంతరం తెరుచుకోనున్నాయి. పైడిమాంబ ఆలయంలో సోమవారం ఉదయం 8 గంటలకు తిరిగి భక్తుల దర్శనానికి అనుమతిస్తారు. అదే విధంగా నగరంలోని కన్యకాపరమేశ్వరి ఆలయంతో పాటు దేవదాయ శాఖ ఆధ్వర్యంలో నడుస్తున్న అన్ని ఆలయాలను మూసివేశారు.- చంద్రగ్రహణాన్ని పురస్కరించుకొని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం రామతీర్థం రామస్వామి దేవస్థానాన్ని కూడా అధికారులు ఆదివారం మధ్యాహ్నం మూసివేశారు. తిరిగి సోమవారం ఉదయం 10.30 గంటలకు తెరవనున్నారు. శుద్ధ జలంతో ఆలయాన్ని సంప్రోక్షణ చేశాక భక్తులకు దర్శన అవకాశం కల్పించనున్నట్టు దేవస్థానం ఈవో వై.శ్రీనివాసరావు తెలిపారు. - బొబ్బిలిలోని చారిత్రాత్మకమైన వేణుగోపాలస్వామి ఆలయంతో పాటు దాడితల్లి, వేంకటేశ్వరస్వామి, బంగారమ్మ, సంతోషిమాత, దేశమ్మతల్లి, ఆంజనేయస్వామి ఆలయాలను ఆదివారం సాయంత్రం మూసివేశారు. సోమవారం ఉదయం గణపతి పూజ, పుణ్యాహవచనం, పంచగవ్యసంస్కారం చేసి విగ్రహాలకు అభిషేకం చేస్తామని పలు ఆలయాల అర్చకులు వివరించారు.

## కోయంబత్తూరు పారిశ్రామికవేత్తలతో మంత్రి లోకేశ్ భేటీ

రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ కోయంబత్తూరు చేరుకున్నారు. కోయంబత్తూరు ఎయిర్ పోర్టులో తమిళనాడు బీజేపీ నేత అమర్ ప్రసాద్ రెడ్డి, అక్కడి తెలుగు ప్రజలు మంత్రి లోకేశ్ కు ఘన స్వాగతం పలికారు. అనంతరం కోయంబత్తూరులోని పారిశ్రామికవేత్తలతో మంత్రి లోకేశ్ సమావేశమయ్యారు. ఈ సందఠరేగా మంత్రి లోకేశ్ మాట్లాడుతూ... ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ లో పెట్టుబడులకు పూర్తి అనుకూల వాతావరణం నెలకొని ఉందని తెలిపారు. పరిశ్రమలకు సింగిల్ విండో అనుమతులతో పాటు స్పీడ్ ఆఫ్ డూయింగ్, ఇన్వెస్టర్స్ ఫ్రెండ్లీ విధానాలను అమలు చేస్తున్నామని వెల్లడించారు. "పరిశ్రమదారులు డీటెయిల్డ్ ప్రాజెక్టు రిపోర్టుతో రాష్ట్రానికి వచ్చాక నిర్మాణం పూర్తయ్యే వరకు పూర్తి బాధ్యత మాదే. రాష్ట్రంలో పెద్దఎత్తున వాయు, జల, రోడ్డు రవాణా సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయి. ముఖ్యమంత్రి చంద్రబాబు గారి నేతృత్వంలో ఆంధ్రపదేశ్ లాజిస్టిక్ హబ్ గా అభివృద్ధి చెందుతోంది. రాష్ట్రంలో అమలు చేస్తున్న పరిశ్రమ అనుకూల విధానాల వల్ల జాతీయ, అంతర్జాతీయ సంస్థలు ఇప్పటికే పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చాయి. పరిశ్రమలకు గమ్యస్థానంగా మారిన ఆంధ్రప్రదేశ్ లో పెట్టుబడులు పెట్టండి" అంటూ మంత్రి లోకేశ్ పిలుపునిచ్చారు.

## సూపర్ సిక్స్-సూపర్ హిట్...

మాధవ్ హాజరుకానున్నారు. గత 15 నెలల తమ పాలనలో సాధించిన విజయాలను, ముఖ్యంగా ఎన్నికల హామీల అమలు తీరును ప్రజలకు వివరించడమే ఈ సభ ముఖ్య ఉద్దేశం. 'సూపర్ సిక్స్' పథకాల ద్వారా రాష్ట్ర ప్రజలకు లక్ష కోట్ల రూపాయలకు పైగా సంక్షేమ, అభివృద్ధి ఫలాలు అందాయని కూటమి నేతలు చెబుతున్నారు. ఈ వివరాలతో పాటు, రాష్ట్రానికి పెట్టుబడులు ఆకర్షించడం, సుపరిపాలన అందించడం వంటి అంశాలను ప్రజల ముందు ఉంచనున్నారు. రాష్ట్రవ్యాప్తంగా వివిధ ప్రాంతాల నుంచి లక్షల సంఖ్యలో ప్రజలు, పార్టీ కార్యకర్తలు హాజరయ్యేలా కూటమి నాయకత్వం భారీ ఏర్పాట్లు చేస్తోంది. 2024 ఎన్నికల్లో 164 స్థానాలతో చారిత్రాత్మక విజయం సాధించిన ఎన్డీఏ కూటమి, తమ ఐక్యతను, పాలన పటిమను చాటిచెప్పేందుకు ఈ సభను ఒక అవకాశంగా భావిస్తోంది.

## ఇది ప్రభుత్వ హత్యే: పారిశుద్ధ్య కార్మికుడి మృతిపై కేటీఆర్ ఫైర్

ములుగు జిల్లాలో పారిశుద్ధ్య కార్మికుడు మైదం మహేశ్ ఆత్మహత్య ఘటన తీవ్ర రాజకీయ దుమారం రేపుతోంది. నెలల తరబడి జీతాలు అందకపోవడంతో మనస్తాపానికి గురై ఓ కార్మికుడు ప్రాణాలు తీసుకోవడం 'ప్రభుత్వ హత్య' కిందకే వస్తుందని అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఈ ఘటనకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి సీతక్క నైతిక బాధ్యత వహించాలని ఆయన డిమాండ్ చేశారు. మహేశ్ మృతి పట్ల తీవ్ర ఆవేదన వ్యక్తం చేసిన కేటీఆర్, ప్రభుత్వం తన వైఫల్యాన్ని కప్పిపుచ్చుకునే ప్రయత్నం చేస్తోందని ఆరోపించారు. "కనీసం నెల జీతాలు కూడా ఇవ్వలేని దుస్థితిలో ప్రభుత్వం ఉండటం సిగ్గుచేటు. ప్రభుత్వ వైఫల్యం వల్లే మహేశ్ ఆత్మహత్య చేసుకున్నాడు" అని ఆయన అన్నారు. మృతుడి కుటుంబాన్ని ఆదుకునేందుకు తక్షణమే రూ. 50 లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలని, మహేశ్ భార్యకు ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని డిమాండ్ చేశారు. మరోవైపు, మహేశ్ మృతిని ప్రమాదంగా చిత్రీకరిస్తూ అధికార పార్టీ నేతలు ఓ వీడియోను ప్రచారం చేస్తున్నారంటూ కేటీఆర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. నీళ్లు అనుకుని పొరపాటున పురుగుల మందు తాగాడని చెప్పించడం, తమ అసమర్థతను కప్పిపుచ్చుకోవడానికి చేస్తున్న క్రూరమైన ప్రచారమని ఆయన విమర్శించారు. ఈ ఘటనపై సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి సీతక్క ప్రజలకు బహిరంగ క్షమాపణ చెప్పాలని కేటీఆర్ డిమాండ్ చేశారు.ఆదివారం కేటీఆర్ ఆదేశాల మేరకు, బీఆర్ఎస్ నేత ఎరువ సతీశ్ రెడ్డి, ఇతర నాయకులతో కలిసి మాధవరావుపల్లిలోని మహేశ్ నివాసానికి వెళ్లి కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందఠరేగా కేటీఆర్ ఫోన్‌లో మహేశ్ తల్లితో మాట్లాడి ఓదార్చారు. ఆరు నెలలుగా జీతం రాకపోవడంతో తన కొడుకు... భార్య, నలుగురు ఆడపిల్లలను పోషించలేక తీవ్రంగా మదనపడ్డాడని ఆమె కన్నీటిపర్యంతమయ్యారు. గతంలో వైద్యానికి డబ్బుల్లేక ఓ బిడ్డను కూడా కోల్పోయామని, ఇప్పుడు బకాయిల కోసం అడిగి అవమానం భరించలేక, పురుగుల మందు తాగి ప్రాణాలు తీసుకున్నాడని ఆమె వాపోయారు. ఆమె మాటలకు చలించిపోయిన కేటీఆర్, బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. మహేశ్ కుమార్తెలకు ఆర్థిక సహాయం అందిస్తామని, రెండు రోజుల్లో సతీశ్ రెడ్డి ద్వారా ఆ సహాయాన్ని చేరవేస్తామని హామీ ఇచ్చారు. జీతాలు రాకపోవడం వల్లే తన మామయ్య ఆత్మహత్య చేసుకున్నాడని, కొందరు వ్యక్తులు బలవంతంగా ఆయనతో పొరపాటున తాగానని వీడియో రికార్డు చేయించారని మృతుడి మేనకోడలు జ్యోతి ఆరోపించడం గమనార్హం.

## ఉపరాష్ట్రపతి ఎన్నికల నేపథ్యంలో 'విందు' రాజకీయాలు!

తమ ఐక్యతను ప్రదర్శించేందుకు రెండు కూటములు వ్యూహాత్మకంగా వ్యవహరిస్తున్నాయి. ఇందులో భాగంగా, కాంగ్రెస్ అధ్యక్షుడు, రాజ్యసభ ప్రతిపక్ష నేత మల్లికార్జున ఖర్గే సోమవారం సాయంత్రం పార్లమెంట్ అనెక్స్‌లో ఇండియా కూటమి ఎంపీలకు విందు ఇవ్వనున్నారు. ఈ సమావేశం ద్వారా జస్టిస్ సుదర్శన్ రెడ్డికి సంపూర? మద్దతును పునరుదౌటించాలని విపక్షాలు లక్ష్యంగా పెట్టుకున్నాయి.విపక్షాల అభ్యర్థి జస్టిస్ సుదర్శన్ రెడ్డికి ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఒవైసీ మద్దతు ప్రకటించడం గమనార్హం. "తెలంగాణ ముఖ్యమంత్రి నాతో మాట్లాడి జస్టిస్ సుదర్శన్ రెడ్డికి మద్దతు ఇవ్వాలని కోరారు. గౌరవనీయమైన న్యాయ నిపుణుడు, మన హైదరాబాదీ అయిన ఆయనకు మేము మద్దతిస్తాం" అని ఒవైసీ 'ఎక్స్' వేదికగా తెలిపారు.మరోవైపు, ఎన్డీఏ కూటమి కూడా తమ అభ్యర్థి, తమిళనాడుకు చెందిన బీజేపీ సీనియర్ నేత సీపీ రాధాకృష?న్ విజయం కోసం ముమ్మర ప్రయత్నాలు చేస్తోంది. సెప్టెంబర్ 6వ తేదీ కల్లా ఢిల్లీకి చేరుకోవాలని బీజేపీ తమ ఎంపీలందరినీ ఆదేశించింది. పార్టీ అధ్యక్షుడు జేపీ నడ్డా అదే రోజు రాత్రి బీజేపీ ఎంపీలకు విందు ఇచ్చారు. దీనికి కొనసాగింపుగా సెప్టెంబర్ 7, 8 తేదీల్లో ఎన్డీఏ ఎంపీల కోసం పార్లమెంట్ ప్రాంగణంలో రెండు రోజుల వర్క్‌షాప్‌ను నిర్వహిస్తున్నారు. ఎన్నికలకు ముందు రోజు, అంటే సెప్టెంబర్ 8న సాయంత్రం, ప్రధాని నరేంద్ర మోదీ తన అధికారిక నివాసంలో ఎన్డీఏ ఎంపీలకు విందు ఇచ్చి కూటమి బలాన్ని చాటనున్నారు. ఆరోగ్య కారణాలతో జూలై 21న జగ్‌దీప్ ధన్‌ఖడ్ ఉపరాష్ట్రపతి పదవికి రాజీనామా చేయడంతో ఈ ఎన్నిక అనివార్యమైంది. రాజ్యాంగంలోని ఆర్టికల్ 66 ప్రకారం, లోక్‌సభ, రాజ్యసభ సభ్యులతో కూడిన ఎలక్టోరల్ కాలేజ్ రహస్య బ్యాలెట్ ద్వారా నూతన ఉపరాష్ట్రపతిని ఎన్నుకోనుంది.

## విశాఖలో ఈస్ట్ ఇండియా పెట్రోల్ కంపెనీపై పిడుగు

విశాఖపట్నం నగరంలో శనివారం భారీ వర్షాల నడుమ ఓ పెట్రోలియం కంపెనీలో భారీ అగ్నిప్రమాదం చోటుచేసుకుని కలకలం సృష్టించింది. ఈస్ట్ ఇండియా పెట్రోలియం కంపెనీ ప్రాంగణంలోని పెట్రోల్ ఫిల్టర్ ట్యాంక్‌పై పిడుగు నేరుగా పడటంతో ఒక్కసారిగా పెద్ద ఎత్తున మంటలు ఎగిసిపడ్డాయి. దీంతో సమీప ప్రాంతాల్లో కాసేపు ఆందోళనకర వాతావరణం నెలకొంది.ప్రమాద సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది హుటాహుటిన పలు ఫైరింజన్లతో ఘటనా స్థలానికి చేరుకున్నారు. వెంటనే మంటలను అదుపులోకి తెచ్చేందుకు చర్యలు చేపట్టారు. కొద్దిసేపటికే మంటలను పూర్తిగా నియంత్రించడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. ఈ ఘటనపై రాష్ట్ర హోం శాఖ మంత్రి అనిత స్పందించారు. అగ్నిమాపక శాఖ ఉన్నతాధికారులతో ఫోన్‌లో మాట్లాడి ప్రమాద వివరాలను అడిగి తెలుసుకున్నారు. సిబ్బంది సకాలంలో స్పందించి మంటలను పూర్తిగా అదుపులోకి తెచ్చారని ఆమె తెలిపారు. ప్రస్తుతం పరిస్థితి పూర్తిగా నియంత్రణలో ఉందని, ప్రజలు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని హోం మంత్రి భరోసా ఇచ్చారు. ఉన్నతాధికారులు ప్రమాద స్థలంలోనే ఉండి పరిస్థితిని పర్యవేక్షిస్తున్నారని ఆమె వెల్లడించారు.

## సీఎం రేవంత్‌పై బీజేపీ పరువు నష్టం కేసు

సీఎం రేవంత్ రెడ్డిపై తెలంగాణ బీజేపీ సుప్రీంకోర్టులో వేసిన పరువు నష్టం పిటిషన్‌పై సోమవారం విచారణ జరగనుంది. 2024 లోక్‌సభ ఎన్నికల ప్రచారం సందఠరేగా కొత్తగూడెం సభలో రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు బీజేపీ ప్రతిష'ను దెబ్బతీశాయని ఆరోపిస్తూ ఆ పార్టీ నేత కాసం వెంకటేశ్వర్లు గతేడాది హైదరాబాద్ ప్రజాప్రతినిధుల కోర్టులో ఫిర్యాదు చేశారు. బీజేపీ అధికారంలోకి వస్తే రిజర్వేషన్లు రద్దవుతాయని రేవంత్‌రెడ్డి తప్పుడు వ్యాఖ్యలు చేశారని పేర్కొన్నారు. దీనిపై కోర్టు ప్రజాప్రాతినిధ్య చట్టం-1951లోని సెక్షన్-125 కింద కేసు కొనసాగుతుందని తెలిపింది. దీంతో రేవంత్ రెడ్డి హైకోర్టును ఆశ్రయించారు. రాజకీయ ప్రసంగాలు అతిశయోక్తులతో ఉండేవేనని, వాటిని పరువు నష్టంగా పరిగణించలేమంటూ ట్రయల్ కోర్టు ఆదేశాలను హైకోర్టు రద్దు చేసింది. అయితే హైకోర్టు తీర్పును బీజేపీ సుప్రీంకోర్టులో సవాల్ చేసింది. ఆ పిటిషన్ సోమవారం చీఫ్ జస్టిస్ బీఆర్ గవాయి నేతృత్వంలోని ధర్మాసనం ఎదుట విచారణకు రానుంది.

# టమోటా ప్రాసెసింగ్ యూనిట్ కట్టేది ఎవరు





## టమోటా జ్యూస్ ఫ్యాక్టరీ శంకుస్థాపన కే పరిమితమా. ఇంకెన్ని రోజులు పత్తికొండ ప్రజలను మోసం చేస్తారు. రైతులకు గిట్టుబాటు ధర అందించని ఎన్డీఏ ప్రభుత్వం. కనీస వసతులు లేక ఇబ్బంది పడుతున్న రైతులు. పది పర్సెంట్ కమిషన్ తో మార్కెట్ లో నిలువు దోపిడి కాంగ్రెస్ ప్రభుత్వంలో ఏర్పాటు చేసిన వసతులు, నిర్మాణం తప్ప పదేళ్లలో ఒక్క శాతం అభివృద్ధి కూడా లేదు. పత్తికొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి అడ్వకేట్ క్రాంతి నాయుడు బోయ.

**ఆదోని పల్లె వెలుగు సెప్టెంబర్ 7** పత్తికొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ అడ్వకేట్ క్రాంతి నాయుడు మాట్లాడుతూ మా పోరాట ఫలితం పోయిన ప్రభుత్వాల నాయకులు ఇక్కడ టమాటా అసలు జూస్ కి దేనికి పనికి రాదు అంటే, డిపిఆర్ లు సబ్మిట్ చేసి ప్రాసెసింగ్ చేయొచ్చు అని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు తెలియజేస్తే పోయిన వైసీపీ ప్రభుత్వంలో మొదట ప్యాపిలి దగ్గర ఏర్పాటు చేస్తాం అంటే మళ్ళ పోరాడి పత్తికొండ కు తెచ్చుకున్నాం. పత్తికొండ లో శంకుస్థాపన అని హడావిడి చేశారు అప్పటి నాయకులు, చేసింది ఏమీ లేదు, ప్రస్తుత ఎన్డీఏ ప్రభుత్వ నాయకులు పత్తికొండ నుండి కనికదిన్నె కు తీసుకొని పోయి ఆరు నెలలో పూర్తి చేసి పంట వచ్చే టైమ్ కి సిద్ధం చేస్తాం అని చెప్పి కనీసం ఒక ఇటుక కూడా వేయలేదు. అసలు ఈ ప్రభుత్వం ఏం చేసింది, ఏం నిధులు ఇచ్చింది, ఏం నిధులు తెచ్చింది. పోయిన ప్రభుత్వంలో శాంక్షన్ అయిన నిధులనే వీళ్ళు ఏదో తెప్పించాం అన్నారు మరి కార్యరూపం ఎక్కడ పత్తికొండ రైతులకు మార్కెట్ బయట క్రయవిక్రయాలు జరిగి అన్యాయం జరుగుతుంటే పోరాడి మార్కెట్ యార్డ్ లో ఉంటే రేటు స్థిరీకరణ ఉంటుంది అని పోరాడితే, ఇప్పుడు కూడా కనీస మద్దతు ధర లేదు, మార్కెట్ లో కనీస వసతులు లేవు, కాంగ్రెస్ ప్రభుత్వం లో చేసిన నిర్మాణాలు తప్ప ఈ పదేళ్లలో ఈ ప్రభుత్వాలు చేసింది శూన్యం. వచ్చిన రైతులకు కనీస వసతులు లేవు వచ్చే రైతుల సంఖ్య బట్టి ఉండాల్సిన సౌకర్యాలు ఎక్కడా లేవు పది పర్సెంట్ కమిషన్ తో రైతులను నిలువునా దోచుకుంటున్నా నిమ్మకు నీరెత్తినట్లు ఉంటున్న అధికారులు, నాయకులు. మార్కెట్ యార్డ్ కమిటీ అసలు ఏమి చేస్తున్నారు అనేది వాళ్ళే ఆత్మ పరిశీలన చేసుకోవాలి అని అన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి చర్యలు చేపట్టాలని లేకపోతే రైతుల కోసం మరోసారి ధర్నా, రాస్తారోకో చేస్తాం అని తెలియజేశారు.



# హిందువుల మనోభావాలు దెబ్బతియొద్దు.

## వినాయక మండలం వద్ద మాంసాహారం వడ్డించిన వారిపై చర్యలు తీసుకోవాలి. బిజెపి నంద్యాల జిల్లా అధ్యక్షులు అభిరుచి మధు.



**నంద్యాల ప్రతినిధి:: సెప్టెంబర్ 07 (పల్లె వెలుగు)** రాష్ట్రంలో హిందువుల మనోభావాలు దెబ్బతినే విధంగా చేయవద్దని నంద్యాల బిజెపి జిల్లా అధ్యక్షులు అభిరుచి మధు ఘాటుగా హెచ్చరించారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ ఎన్టీఆర్ జిల్లా నందిగామ లో వినాయక నిమజ్జనం సందరరేగా వైసిపి నాయకులు మాంసాహార భోజనం పెట్టడం హిందువుల మనోభావాలు దెబ్బతినడమే అన్నారు. వైసిపి నాయకులకు హిందువులు అంటే ఎందుకు వివక్ష. గత వైసిపి ప్రభుత్వ హయంలో హిందూ దేవాలయాలు ధ్వంసం చేసి ఇష్టారాజ్యంగా వ్యవహరించారన్నారు. మతమార్పిడి లు చేయడంతోనే ప్రజలు వైసిపి కి ఎన్నికల్లో గుణపాఠం చెప్పారన్నారు. ఎవరి దేవుడు వారికి ముఖ్యమని ఏ దేవుళ్ళ పండుగలో వారి మనోభావాలు దెబ్బతీయకూడదని అన్నారు. శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం సెట్టింగ్ వేసి పూజలు చేసినప్పుడు కూడా హిందువుల మనోభావాలు దెబ్బ తిన్నాయన్నారు. హిందూ దేవుళ్ల పై నమ్మకం లేకుంటే సైలెంట్ గా ఉండాలని ఇలాంటి కార్యక్రమాలకు వైసిపి నాయకులు పూనుకుంటే హిందువుల ఆగ్రహానికి గురికావలసిందే అన్నారు. నంది గామా లో మాంసాహారం వడ్డించిన వారిపై కఠినచర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. భవిష్యత్తులో హిందువుల పండుగల్లో ఇలాంటి సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు గట్టి చర్యలు తీసుకోవాలని కోరారు.

# కొనసాగుతున్న వైద్య శిబిరం



**బండి ఆత్మకూరు పల్లె వెలుగు సెప్టెంబర్ 7 :** నంద్యాల జిల్లా ఆరోగ్య వైద్యాధికారి వెంకటరమణ ఆదేశాల మేరకు బండి ఆత్మకూరు మండల పరిధిలోని నారాయణపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఉన్న కడప గ్రామంలో ఉచిత వైద్య శిబిరాన్ని కొనసాగిస్తూ ఉన్నారు. రెండు రోజుల క్రితం గ్రామంలో ని ప్రజలు జ్వరాలతో బాధపడుతున్నారన్న పుకార్ల మేరకు జిల్లా వైద్యాధికారి వెంకటరమణ గ్రామాన్ని సందర్శించి అక్కడి పరిస్థితులను సమీక్షించారు. గ్రామంలో ఇంటింటా తిరిగి పరిశీలించిన మేరకు ప్రజలు సాధారణ వ్యాధులతోనే బాధపడుతున్నట్లుగా గుర్తించారు. అక్కడ వైద్య సిబ్బందిని అప్రమత్తం చేసి వైద్య శిబిరాన్ని ఆదివారం కూడా కొనసాగించమని డిఎంహెచ్వో ఆదేశాల మేరకు వైద్యాధికారి సమీరా ఆధ్వర్యంలో మెడికల్ క్యాంపులు నిర్వహించారు. ఉదయం నుండి మధ్యాహ్నం వరకు నిర్వహించిన శిబిరానికి రెండు జ్వరం కేసులు మాత్రమే నమోదు అయినట్లుగా గుర్తించారు. గ్రామంలో పారిశుధ్య లోపం ఉన్నట్లుగా గుర్తించారు. పంచాయతీ కార్యదర్శి రామచంద్రుడు హరిత రాయబారులతో కలిసి గ్రామంలోని వీధులన్నింటా బ్లీచింగ్ పౌడర్ ను చల్లించారు. రాత్రి గ్రామంలో ఫాగింగ్ చేస్తానని పేర్కొన్నారు. గ్రామంలో డ్రైనేజీ వ్యవస్థ కూడా సరిగా లేకపోవడంతో వర్షపు నీళ్ళు రోడ్లపై ప్రవహిస్తూ నిల్వ ఉండిపోయి దోమల ఉత్పత్తికి కారణం అవుతూ ఉన్నాయి. గ్రామంలో రోడ్లు వేసే సమయంలో కాంట్రాక్టర్లు డ్రైనేజీ నిర్మాణాన్ని విస్మరించారు. రోడ్డు వేసే సమయంలో ఎవరి ఇంటి ముందర గోడలు పీకితే ఎలాంటి ఘర్షణలు తలెత్తు తాయని పసిగట్టిన కాంట్రాక్టర్లు ఎందుకొచ్చిన గొడవలు అంటూ డ్రైనేజీ లేకుండా సిమెంటు రోడ్లు వేయడంతో రోడ్లు పై నీళ్లు నిలబడే పరిస్థితులు నెలకొంటూ ఉన్నాయి. ఇదే గ్రామంలో రెండు రోజుల క్రితం జిల్లా మలేరియా అధికారి చంద్రశేఖర రావు పర్యటించి పారిశుద్ధంపై ప్రజలకు అవగాహన కల్పించే ప్రయత్నం చేశారు. ఇంటి పరిసరాలు, వీధులు పరిశుభ్రంగా ఉంచుకోవాలని జిల్లా మలేరియా అధికారి ప్రజలకు హితబోధ చేశారు. సీజన్లలో సర్వసాధారణంగా వచ్చే వ్యాధుల పట్ల జాగ్రత్త వహించి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని తెలియజేశారు. గ్రామంలో అరకొరగా జ్వరాలు వచ్చిన సంఘటనలను భూతద్దంలో చూపి ప్రజలను భయపెడుతున్నారని పలువురు చర్చించుకుంటున్నారు.

# నంద్యాల జిల్లా లో ఘనంగా ఆత్మీయ బ్రాహ్మణ సంక్షేమ సమాఖ్య సమావేశము.



## బ్రాహ్మణుల సమస్యల పరిష్కారానికి పోరాటం చేస్తామని నాయకుల వెల్లడి.

**పల్లె వెలుగు నంద్యాల రూరల్.** నంద్యాల జిల్లా బ్రాహ్మణ సంక్షేమ సమాఖ్య వారి ఆధ్వర్యంలో బ్రాహ్మణ ఆత్మీయ సమావేశం, కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవం పట్టణంలోని ఎఫ్ ఎల్ ఎన్ ఎస్ ఫంక్షన్ హాల్ లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బ్రాహ్మణ సంఘ రాష్ట్ర అధ్యక్షుడు ఎం వెంకటరామరాజు పాల్గొన్నారు. అనంతరం మీడియాతో బ్రాహ్మణ సంఘ రాష్ట్ర అధ్యక్షుడు ఎం వెంకటరామరాజు మాట్లాడుతూ జిల్లాలో మరియు నియోజకవర్గాల్లో బ్రాహ్మణులకు కమిటీలు ఏర్పాటు చేసి బ్రాహ్మణులను ఐక్యతగా తీసుకువస్తామని తెలిపారు. బ్రాహ్మణుల సమస్యల పరిష్కారం,వారి అభివ ృద్ధి కోసం పోరాటాలు చేయడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని వారు పేర్కొన్నారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం మేనిఫెస్టోలో బ్రాహ్మణులకు ఇచ్చిన 11 అంశాలలో ఇప్పటివరకు మూడు మాత్రమే నెరవేర్చారని, మిగిలిన తొమ్మిది అంశాలను కూడా త్వరగా పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. ముఖ్యంగా జిల్లాలో బ్రాహ్మణ వివాహ భవనం కమ్యూనిటీ హాల్స్,వాటికి వెంటనే నిధులు కేటాయించి నిర్మాణాలు చేపట్టాలని, నంద్యాల జిల్లా బ్రాహ్మణ కమిటీ సభ్యుల తరపున వారు ప్రభుత్వాన్ని కోరారు. ప్రభుత్వం నిధులు కేటాయించి కమ్యూనిటీ హాల్ను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం రాష్ట్ర బ్రాహ్మణ సంక్షేమ సమాఖ్య రాష్ట్ర కార్యదర్శి నగరడొణ సుధీర్ మాట్లాడుతూ జిల్లాలో ఉన్నటువంటి ఏడు నియోజకవర్గంలో ఉన్న బ్రాహ్మణ అందరినీ కలిపి కమిటీ ఏర్పాటుచేసి ఈరోజు ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని తెలిపారు . ఏవైతే బ్రాహ్మణులకు సమస్యలు ఉన్నాయో కూటమి ప్రభుత్వం ద ృష్టికి తీసుకెళ్లి సమస్యలన్నిటి ప్రభుత్వం ద ృష్టికి తీసుకెళ్లాలని ఈ కమిటీని ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు . ముఖ్యంగా పట్టణంలో మున్సిపాలిటీ పరిధిలో ఉన్నటువంటి దేవాలయాల్లో పనిచేస్తున్న అర్చకులకు కూటమి ప్రభుత్వం నుండి పదివేల రూపాయలు పారిదోషకం అందడం లేదని, మరో ముఖ్య ఉద్దేశం ఏమిటంటే మన బ్రాహ్మణ కులంలో పురోహితులకు పెళ్లిళ్లు కావాలంటే చాలా ఇబ్బందికరంగా అవుతుందని, ఆడపిల్లని ఇవ్వాలంటే ఆడపిల్ల తండ్రులు చాలా ప్రశ్నలు లేవనెత్తుతున్నారని, దయచేసి ఆడపిల్లల తల్లిదండ్రులు ఆలోచించి పురహితులు సాఫ్ట్వేర్ ఉద్యోగుల కంటే పురోహితులే ఎక్కువగా సంపాదిస్తున్నారని ఆ విషయాన్ని ఆడపిల్ల తల్లిదండ్రులు తెలుసుకోవాలని సూచించారు . అలాగే నంద్యాల పట్టణంలో బ్రాహ్మణ భవనాన్ని కూడా ఏర్పాటు చేయుటకు నంద్యాల ఎమ్మెల్యే మంత్రి ఎన్ఎండి ఫరూక్, బీసీ జనార్ధన్ రెడ్డి , త్వరలో కలిసి మంత్రి కోరడం జరుగుతుందని అన్నారు . అలాగే వీలైతే సీఎం చంద్రబాబును, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ,మంత్రి నారా లోకేష్ ని కూడా కలిసి మా యొక్క సమస్యలను కచ్చితంగా మా కమిటీ ద్వారా వారు ద ృష్టికి తీసుకెళ్తామని, సమస్యలన్నీ కూడా ప్రభుత్వం ద ృష్టికి త్వరలో తీసుకెళ్తామని త్వరగా పరిష్కరించాలని కోరుతున్నామని తెలిపారు. అనంతరం కార్యక్రమంలో చిన్నారి లాస్య భరతనాట్య ప్రదర్శన అందరిని ఆకట్టుకుంది. సేవ బ్రాహ్మణ మహిళలకు సన్మాన నిర్వహించి బహుమతిని ఇవ్వడం జరిగిందని తెలిపారు. అనంతరం ఈ కార్యక్రమంలో బ్రాహ్మణ సంఘ రాష్ట్ర అధ్యక్షుడు ఎం వెంకటరామరాజు, రాష్ట్ర బ్రాహ్మణ సంక్షేమ సమాఖ్య రాష్ట్ర కార్యదర్శి సుధీర్, మామిల్లపల్లి ప్రభాకర్ శర్మ,అరవింద ప్రసాద్,మహిళా విభాగ అధ్యక్షురాలు ఆర్ ఎ శాంతి, ఎంకె నాగరాజు, క ృష?కాంత్,బాలమురళీక ృష?, రాజశేఖర్,పుల్లయ్య శర్మ,సుదర్శన్,పద్మనాభ శర్మ,శారదావాని,శ్రీనివాస మూర్తి,కరణం,నవీన్,ప్రశాంతి,స్వర?లత. ఎన్ వివిఎస్ శుక్లా,పావని, క ృష?మోహన్ శర్మ,మల్లికా,హారిక ృష?, సత్యనారాయణ,రమేష్, కిరణ్,తదితరులు పాల్గొన్నారు.



# శ్రీఅచల పరిపూర్ణ యోగానంద ఆశ్రమంలో ఘనంగా సంపూర్ణ చంద్రగ్రహణం, పౌర్ణమి పూజలు .

## లోక కళ్యాణం కోసమే సామూహిక యజ్ఞాలు. యోగానంద గురూజీ .



**పల్లె వెలుగు నంద్యాల.** సంపూర్ణ చంద్రగ్రహణం, పౌర్ణమి వేడుకలు పురస్కరించుకొని లోక కళ్యాణం కోసం సామూహిక యజ్ఞ, విశేష పూజలు నిర్వహించామని ప్రముఖ యోగా గురువులు యోగానంద గురూజీ అన్నారు. ఆదివారం నంద్యాల పట్టణం హౌసింగ్ బోర్డు కాలనీ శ్రీ అమ్మ స్పటికి అమర లింగేశ్వర స్వామి ఆలయ ప్రాంగణం శ్రీ అచల పరిపూర? యోగానంద పామూలేటి స్వామి ఆశ్రమంలో సంపూర? చంద్రగ్రహణం, పౌర?మి ప్రత్యేక పూజలు నిర్వహించారు. చంద్రగ్రహణం ప్రత్యేక విశేష పూజలకు పట్టణంతో పాటు సమీప గ్రామాల భక్తులు పాల్గొని సామూహిక యజ్ఞ పూజలు చేశారు. భక్తులకు ధాత వెంకటేశ్వరరెడ్డి అన్నప్రసాద వితరణ చేశారు.

# ఈ నెల 13న ఎమ్మిగనూరు లో దళితుల సమ్మేళన సభ



**ఎమ్మిగనూరు పల్లె వెలుగు సెప్టెంబర్ 7** ఎమ్మిగనూరు పట్టణంలో డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ భవన నిర్మాణం నకు రూ.2 కోట్లు నిధులు మంజూరు, ఎమ్మిగనూరు మున్సిపల్ కౌన్సిల్ తీర్మానం నెంబర్ 153/2012 ఆమోదం మేరకు భారత మాజీ ఉప ప్రధాని, దళితుల ఆశాజ్యోతి, స్వాతంత్ర్య సమర యోధుడు డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ కాంస్య విగ్రహాన్ని నెల కొల్పాలన్న డిమాండ్ల సాధన కోసం ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు ఈ నెల 13న ఎమ్మిగనూరు పట్టణంలో కురి? కళ్యాణ మండపము నందు దళితుల సమ్మేళన సభ"ను వందలాది మందితో నిర్వహిస్తున్నట్లు కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు యస్.దేవ సహాయం, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ భవన సాధన కమిటి చైర్మన్ కదిరికోట ఆదెన్న లు తెలిపారు. వారు ఆదివారం స్థానిక కెవిపిఎస్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన పాత్రికేయుల సమావేశంలో వెల్లడించారు. ఈ సందరరేగా వారు మాట్లాడుతూ... డిమాండ్ల సాధన కోసం దళిత, గిరిజనులు పార్టీలకతీతంగా ఐక్యంగా ముందుకు రావాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. భారతదేశంలో రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్, భారత మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ లు రెండు కళ్ళు లాంటి వాళ్ళు అని ఈ సందరరేగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు జి. ఆనంద్ చైతన్య మాదిగ,గంజహల్లి మహదేవ్ మాదిగ, దళిత రచయితల సంఘం(ద.ర.సం) వ్యవస్థాపకులు ఆరెకంటి భాస్కర్, బుడగ జంగం హక్కుల పోరాట సమితి నాయకులు రుద్రాక్షల బజారి, సంకుల మహాలింగప్ప, రుద్రాక్షల దస్తగిరి, ఆంధ్రప్రదేశ్ తాలూకా మాల మహానాడు అధ్యక్షులు కె.యం.ఉసేనప్ప, నేషనల్ క్రిస్టియన్ కౌన్సిల్ (యన్.సి.సి) నాయకులు కదిరికోట వెస్లీ సునీల్, రోజా ఆర్ట్స్ ఉసేని, టీచర్ ఎరుకల క ృష?, ఎల్ఐసి ఏ.వో. పరిగెల భాస్కర్, అఖిల భారత రైతు కూలి సంఘం జిల్లా కార్యదర్శి యస్.రాజు, కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్) నాయకులు గోనెగండ్ల కరుణాకర్, సప్పోగు తిమ్మన్న, సుమాల అంతోని, కలుగొట్ల మాల రాజా రమేష్, సుమాల మెకానిక్ రాజు, కోటేకల్ చిన్నప్ప, సోగనూరు రాముడు, వెంకటాపురం గుంటెప్ప, కమిటి సభ్యులు ముగతి సోమన్న, నరసన్న, దేవపాల్, చిలకల డోణ డా నియల్, పొణకలదిన్నె లక్ష్మన్న, గుడికల్ మాల ఆనంద్, బూదూరు ప్రకాశం, తిమ్మం దొడ్డి మాదన్న తదితరులు పాల్గొన్నారు.

# పంచాయితీకి లక్షల్లో ఆదాయం వీధుల్లోనే మాంసవిక్రయాలు

## చోద్యం చూస్తున్న అధికారులు

**దొర్నిపాడు సెప్టెంబర్ 7 పల్లె వెలుగు న్యూస్** దొర్నిపాడుగ్రామపంచాయతీకి ప్రతి సంవత్సరం జరిగే సంత మార్కెట్ వేలంపాటల్లో లక్షల్లో ఆదాయం ఉన్న సంత మార్కెట్కు అన్ని సౌకర్యాలు ఉన్న మాంస విక్రయాలు మాత్రందేవాలయాలు జనసంచారం ఎక్కువగా ఉండే ప్రధాన రోడ్లపైనే విక్రయాలు నిర్వహిస్తున్న అధికారులు చోద్యం చూస్తున్నారు, వివరాలు ఇలా ఉన్నాయి ,ప్రజలకు అవసరమైన అన్ని రకాల నిత్యావసర సరుకులు కూరగాయలు వంటివి విక్రయించుకోవడానికి అన్ని సౌకర్యాలతో కూడిన సంత మార్కెట్ ను ప్రభుత్వం ఏర్పాటు చేసింది ,కూరగాయలు ఆకుకూరలతో పాటు మాంస విక్రయాలనుకూడా సంత మార్కెట్లోనేవిక్రయించాలి, కానీ కొందరు విక్రయదారులు ఎంతో కాలంగా వీధుల్లోనే జీవాలను కోసి విక్రయాలు చేయడం వల్ల మహిళలు ,వ ృద్ధులు ,చిన్నపిల్లలు బ్రాహ్మణ మహిళలు, వైశ్య మహిళలు ,ప్రజలు, వాహనాల రాకపోకలకు ఇబ్బందులకు గురవుతున్నారు, విచ్చలవిడిగా మాంసం విక్రయాలు జరుగుతున్న విషయాన్నిపంచాయతి అధికారులకు తెలియజేసిన నిర్లక్ష్యంగా చోద్యం చూస్తున్నారే గాని చర్యలు తీసుకున్న పాపాన పోలేదని ప్రజలు అంటున్నారు ఆదాయమే ధ్యేయంగా అధికారులు పనిచేస్తున్నారని ప్రజలు అంటున్నారు, ఇప్పటికైనా అధికారులు స్పందించి మార్కెట్లోనేవిక్రయాలు జరిగేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు

# రైతు సమస్యలపై రాష్ట్రవ్యాప్తంగా 'అన్నదాత పోరు'



## రైతుల ఆత్మగౌరవాన్ని కాపాడేందుకు ఆదోని సబ్ కలెక్టర్ కార్యాలయం దగ్గర నిరసన – ఎమ్మిగనూరు నియోజకవర్గ ఇంచార్జ్, మాజీ ఎంపీ, బుట్టా రేణుక

ఎమ్మిగనూరు పల్లె వెలుగు సెప్టెంబర్ 7 ఎమ్మిగనూరు, సెప్టెంబర్ 7 రాష్ట్రవ్యాప్తంగా రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు రోజురోజుకు మరింత తీవ్రమవుతున్నాయి. ఎరువుల కొరత, యూరియా బ్లాక్ మార్కెట్, పంటలకు గిట్టుబాటు ధరలు లేకపోవడం వంటి సమస్యలతో రైతులు ఆర్థికంగా, సామాజికంగా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రైతులు పంటల సాగులోనే కాకుండా జీవనోపాధి కొనసాగించడంలో కూడా కష్టాలు పడుతున్నారు. ఈ నేపథ్యంలో, రైతుల ఆవేదనకు స్వరమివ్వడానికి, వారి ఆత్మాభిమానాన్ని కాపాడేందుకు వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 9, 2025న అన్ని ఆర్.డి.ఓ కార్యాలయాల ముందు శాంతియుత నిరసన కార్యక్రమాలు 'అన్నదాత పోరు' పేరుతో నిర్వహించబడనున్నాయి. ఎమ్మిగనూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జ్, మాజీ పార్లమెంట్ సభ్యురాలు బుట్టా రేణుక ఆదివారం ఎమ్మిగనూరు పట్టణంలోని పార్టీ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఈ విషయాన్ని ప్రకటించారు. సమావేశానికి రైతులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరయ్యారు. ముందుగా బుట్టా రేణుక వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ రైతు విభాగ అధ్యక్షులు వెంకటేశ్వర్ రెడ్డి, పట్టణ రైతు విభాగ అధ్యక్షులు శ్రీధర్ రెడ్డి మరియు పార్టీ శ్రేణులతో కలసి 'అన్నదాత పోరు' పోస్టర్‌ను ఆవిష్కరించి, కార్యక్రమం గురించి పూర్తి వివరాలు తెలియజేశారు. ఈ సందరరేగా బుట్టా రేణుక మాట్లాడుతూ, "రైతులు గత కొన్ని నెలలుగా యూరియా కోసం క్యూల్లో నిలబడి, రోజంతా వేదన పడుతున్నారు. ఎరువులు, విత్తనాలు సమయానికి అందకపోవడం వల్ల పంటల కాలపరికరం దెబ్బతింటోంది. ఫలితంగా పంటలు నష్టపోతున్నాయి. ఇది రైతులకే కాకుండా రాష్ట్ర ఆర్థికవ్యవస్థకే పెద్ద దెబ్బ" అని అన్నారు. ఈ పరిస్థితిని గమనించి స్పందించాల్సిన వ్యవసాయ మంత్రి, రైతులను అవమానించేలా వ్యాఖ్యలు చేయడం చాలా దారుణం. రైతులు యూరియా కోసం క్యూ లైన్లలో నిల్చుంటే, వారు బఫే భోజనం కోసం క్యూ లో ఉన్నట్లుగా మంత్రి ఎద్దేవా చేయడం అమానుషం. ఇది రైతు వ్యతిరేక ధోరణికి నిదర్శనం" అని మండిపడ్డారు. ప్రభుత్వం మార్క్‌ఫెడ్ ద్వారా రైతులకు కేటాయించాల్సిన యూరియాలో గణనీయమైన కోత పెట్టి, ప్రైవేట్ డీలర్లకు ఎక్కువ కేటాయించడం వలన ఈ సమస్య మరింత తీవ్రమైంది. ప్రైవేట్ వ్యాపారులు యూరియా నిల్వలు చేసి, బ్లాక్ మార్కెట్లో అధిక ధరలకు అమ్ముతున్నారు. రైతులకు రూ.270కి దొరకాల్సిన యూరియా బస్తా రూ.450 నుంచి రూ.600 వరకు అమ్ముతున్నారు. ఒక్కో బస్తాపై రైతులు రూ.200–300 అదనపు భారం భరిస్తున్నారు. దీని వలన రూ.250–300 కోట్ల స్కాం చోటు చేసుకుంది. ఇది రైతుల రక్తాన్ని పీల్చే కుట్ర" అని బుట్టా రేణుక ఘాటుగా ఆరోపించారు. ప్రతి సంవత్సరం రాష్ట్రంలో సగటున 6–7 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా వినియోగించబడుతుంది. ఇందులో పెద్ద భాగాన్ని ప్రైవేట్ వ్యాపారులు నియంత్రించడం వలన రైతులు కష్టాలు పడుతున్నారు. ప్రభుత్వం ఈ అక్రమ నిల్వలపై కఠిన చర్యలు తీసుకోవడంలో విఫలమైంది. ప్రభుత్వ విభాగాలను ఎరువుల పంపిణీలో వినియోగించకపోవడం వల్ల పరిస్థితి మరింత క్లిష్టమైంది" అని అన్నారు.చంద్రబాబు పాలనలో రైతుల పరిస్థితిని గుర్తుచేసిన బుట్టా రేణుక , "ఆ సమయంలో పంటలకు గిట్టుబాటు ధరలు లేక రైతులు వరుసగా ఆత్మహత్యలు చేసుకున్నారు. పంట బీమా, రైతు భరోసా వంటి పథకాలు రద్దు చేశారు. ఎన్నికల ముందు సంవత్సరానికి రూ.40,000 ఇస్తామని హామీ ఇచ్చి, వాస్తవానికి కేవలం రూ.5,000 మాత్రమే ఇచ్చారు. రైతులను ఇలా మోసం చేశారు. వ్యవసాయం దండగ అని తక్కువ చేసిన చంద్రబాబు పాలనలో రైతుల గౌరవం పూర్తిగా దెబ్బతింది" అని వ్యాఖ్యానించారు.వైసీపీ ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం తీసుకున్న నిర?యాలను గుర్తుచేస్తూ బుట్టా రేణుక , "ధరల స్థిరీకరణ నిధి ద్వారా రూ.7,802 కోట్లు ఖర్చు చేసి పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించాం. ఉచిత పంట బీమా, ఇన్‌పుట్ సబ్సిడీ, సున్నా వడ్డీ రుణాలు రైతులకు అందించాం. రైతు భరోసా కేంద్రాల ద్వారా నాణ్యమైన ఎరువులు, విత్తనాలను సమయానికి అందించాం. చీనీ, ఉల్లి వంటి పంటలకు మార్కెట్ ధర పడిపోయినప్పుడు, ప్రభుత్వం నేరుగా కొనుగోలు చేసి రైతులకు మద్దతు ఇచ్చింది. ఈ విధంగా రైతు కుటుంబాల అండగా నిలిచాం" అని వివరించారు.ప్రస్తుత ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తిచూపుతూ, "ఈ సీజన్‌లో సాగు విస్తీర?ం తగ్గినా, విత్తనాలు, ఎరువులు సరఫరా చేయడంలో ప్రభుత్వం విఫలమైంది. గతంలో పుట్టి వడ్లు రూ.16 వేలు ఉండగా, ఇప్పుడు రూ.12 వేలకు పడిపోయాయి. చీనీ ధర గతంలో టన్నుకు లక్ష రూపాయలు ఉండగా, ఇప్పుడు రూ.15 వేలకే పడిపోయింది. ఉల్లికి ప్రభుత్వం రూ.1200 మద్దతు ధర ఇవ్వడం రైతులను అవమానించడం వంటిది. కనీసం క్వింటా రూ.3 వేలతో కొనుగోలు చేయాలని మేము డిమాండ్ చేస్తున్నాం. రైతుల కోసం రూ.5 వేల కోట్లతో ధరల స్థిరీకరణ నిధి ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చిన ప్రభుత్వం ఇప్పటికీ ఆ నిధి ఏర్పాటు చేయలేదు" అని బుట్టా రేణుక విమర్శించారు.ప్రస్తుతం రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని బుట్టా రేణుక డిమాండ్ చేశారు 1. రాష్ట్రంలోని అన్ని రైతులకు తక్షణమే అవసరమైన యూరియా మరియు ఇతర ఎరువులు




అందించాలి.బి 2. బ్లాక్ మార్కెట్ మరియు అక్రమ నిల్వలపై కఠిన చర్యలు తీసుకోవాలి. 3. ప్రతి పంటకు గిట్టుబాటు ధరను హామీ ఇవ్వాలి. 4. ఉచిత పంటబీమా, ఇన్‌పుట్ సబ్సిడీని వెంటనే పునరుద్ధరించాలి. 5. వర్షాల కారణంగా భారీ నష్టాలు ఎదుర్కొన్న రైతులకు తక్షణ ఆర్థిక సహాయం అందించాలి.

రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్న ఈ సమయంలో, వారి గొంతుకను బలంగా వినిపించాల్సిన అవసరం ఉంది. ఈ సమస్యల పరిష్కారం కోసం వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో 'అన్నదాత పోరు' పేరుతో సెప్టెంబర్ 9వ తేదీ ఉదయం 10 గంటలకు ఆదోని సబ్ కలెక్టర్ కార్యాలయం ముందు శాంతియుత నిరసన కార్యక్రమం నిర్వహించనున్నాం. ఈ సందరరేగా రైతుల తరపున వినతిపత్రం సమర్పిస్తాం. ఎమ్మిగనూరు నియోజకవర్గంలోని రైతులు, పార్టీ శ్రేణులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి" అని బుట్టా రేణుక పిలుపునిచ్చారు.

**సమావేశం ముగిసిన అనంతరం, పార్టీ శ్రేణుల సమక్షంలో ఆమె 'అన్నదాత పోరు' పోస్టర్లను ఆవిష్కరించారు.** ఈ కార్యక్రమంలో మునిసిపల్ చైర్మన్ డాక్టర్ రఘు,రాష్ట్ర మేధావుల ఫోరం సంయుక్త కార్యదర్శి కె. ఆర్. లక్ష్మి కాంత్ రెడ్డి, రాష్ట్ర బిసి సెల్ సంయుక్త కార్యదర్శి వీరుపాక్షి రెడ్డి,రాష్ట్ర సాంస్కృతిక విభాగ కార్యదర్శి కాసిరెడ్డి,జిల్లా చేనేత అధ్యక్షులు యం. కె. శివ, జిల్లా యాక్టివిటీ కార్యదర్శులు నాగేష్ నాయుడు,బందేనవాజ్,జిల్లా బూత్ కమిటీ ప్రధాన కార్యదర్శి కె. రమేష్, అంగన్వాడీ జిల్లా కార్యదర్శి జి. సావిత్రి,జిల్లా అధికార ప్రతినిధి కదిరికోట సునీల్ కుమార్, జిల్లా మైనారిటీ విభాగ ఉపాధ్యక్షులు మహబూబ్ బేగ్, నియోజకవర్గ గ్రీవెన్స్ సెల్ అధ్యక్షులు విశ్వనాథ్ రమేష్, నియోజకవర్గ ఆర్. టి. ఐ నియోజకవర్గ అధ్యక్షులు రాజా శరత్,నియోజకవర్గ మైనారిటీ అధ్యక్షులు ఖాసీం బెగ్, పట్టణ అధ్యక్షులు కామర్తి నాగేశప్ప, పట్టణ ఉపాధ్యక్షులు బి. బజారి రెడ్డి, కోటకొండ నరసింహులు, పట్టణ ప్రధాన కార్యదర్శి కోరిశెట్టి విశ్వనాథ్,పట్టణ కార్యదర్శి బుట్టా ఈరన్న,పట్టణ కార్యవర్గ సభ్యులు అల్తాఫ్, పట్టణ బిసి సెల్ అధ్యక్షులు వెంకటాపురం బోయ బజారి, పట్టణ మహిళ అధ్యక్షులు లతా రెడ్డి,పట్టణ యువజన విభాగ అధ్యక్షులు బోయ రాజు, 22వ వార్డు కౌన్సిలర్ డిష్ కేశవరెడ్డి,15వ వార్డు ఇంచార్జ సయ్యద్ ఫయాజ్,29వ వార్డు ఇంచార్జ పామయ్య, 4వ వార్డు ఇంచార్జ నాగేంద్ర,31వ వార్డు ఇంచార్జ పాల శ్రీనివాస్ రెడ్డి, నందవరం మండల సీనియర్ నాయకులు కె. ఆర్ రామాకోటేశ్వర్ రెడ్డి, నందవరం మండల ప్రచార విభాగ అధ్యక్షులు నరసరాజు,గోనెగండ్ల మండల ఉపాధ్యక్షులు అల్లాబకాష్, నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు, రైతులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు

## ఆదోని మెడికల్ కాలేజిని ప్రభుత్వమే నిర్వహించాలని సిపిఎం ఆధ్వర్యంలో రాస్తారోకో.




ఆదోని పల్లె వెలుగు సెప్టెంబర్ 7 ఆదోని లో మెడికల్ కాలేజీని ప్రభుత్వం నిర్వహించాలి,పిపిపి పేరుతో మెడికల్ కాలేజీలు ప్రైవేటు వారికి అప్పగించడానికి వ్యతిరేకించాలని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో స్థానిక ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజ్ దగ్గర రాస్తారోకో నిర్వహించడం జరిగింది. కార్యక్రమమును ఉద్దేశించి సిపిఎం జిల్లా ప్రధాన కార్యదర్శి గౌస్ దేశాయ్,జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వెంకటేశులు,రాధాక ృష? వీరు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వము మెడికల్ కాలేజీల పట్ల పూర్తిగా నిర్లక్ష్యంగా ఉందని వారు తెలిపారు.మెడికల్ కాలేజ్ నిర్మాణాన్ని,నిర్వహణను ప్రైవేట్ వ్యక్తులకు అప్పజెప్పడంతో పేదలకు వైద్యం దూరమయ్యే ప్రమాదం ఉందని వారు తెలియజేశారు.గతంలో చంద్రబాబు నాయుడు యూజర్ చార్జీల పేరుతో పేదలకు వైద్యం దూరం చేసే విధంగా ప్రజలపై భారాలు మోపడం జరిగిందని వారు గుర్తు చేశారు.మరలా ఇప్పుడు పి పి పి పేరుతో ప్రభుత్వ వైద్యాన్ని కార్పొరేట్ కంపెనీలకు అప్పజెప్పే కుట్ర ప్రభుత్వం చేస్తుందని వారు తెలిపారు. కావున ప్రజలకు ఉపయోగపడే విధంగా ప్రభుత్వమే మెడికల్ కాలేజ్ నిర్వహించాలని రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా నాయకులు వీరశేఖర్, హనుమంతు,లక్ష్మన్న,లింగన్న, గోవిందు,బాలక ృష?,తిక్కన్న, రంగారెడ్డి,మల్లయ్య ఆదోని పట్టణ,మండల నాయకులు గోపాల్,తిప్పన్న,వీరేష్,వెంకటేష్, వీరారెడ్డి,రామాంజనేయులు,భాష మరియు ఆదోని రెవెన్యూ డివిజన్ పరిధిలోని నాయకులు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వం నిర్లక్ష్యంపై వైయస్ఆర్సీపీ రైతు పోరు

### రైతు సమస్యల పైన 9 వ తేదీన జరిగే అన్నదాత పోరును జయప్రదం చేయండి. ఆలూరు ఎమ్మెల్యే బుసినే విరుపాక్షి పిలుపు.



ఆదోని పల్లె వెలుగు సెప్టెంబర్ 7 ఈరోజు ఆలూరు పట్టణంలో ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ నందు ఈనెల 9 వ తేదిన జరిగే అన్నదాత పోరు పోస్టర్ ను విడుదల చేసిన ఆలూరు ఎమ్మెల్యే బుసినే విరుపాక్షి 9వ తేదీ మంగళవారం జరుగు అన్నదాత పోరు కార్యక్రమాన్ని ఆలూరు మండలం నియోజకవర్గంలోని వైఎస్ఆర్సిపి కార్యకర్తలు నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి కన్వీనర్, ఎంపీపీ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, జిల్లా కార్యవర్గ సభ్యులు, తాలుక కార్యవర్గ సభ్యులు, మండల కార్యవర్గ సభ్యులు,కో కన్వీనర్, సర్పంచ్ లు, ఎంపీటీసీ లు వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# 100 వసంతాలు పూర్తి చేసుకున్న మర్చంట్ క్లబ్




## ఎమ్మెల్యే పార్థసారథి, ఎమ్మెల్సీ బీటి నాయుడు, ఎమ్మెల్సీ మధుసూదన్, డీఎస్పీ హేమలత హాజరు

ఆదోని అర్బన్ పల్లె వెలుగు సెప్టెంబర్ 7 ఆదోని పట్టణంలో ఫ్లైఓవర్ బ్రిడ్జి కింద ఉన్న మర్చంట్ క్లబ్ ( టెన్నిస్ కోర్ట్ ,,) 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందరరేగా ఘనంగా క్లబ్ మెంబర్స్ వివిధ ప్రముఖ సంఘాల నాయకులు అడ్వకేట్లు సంబరాలు చేసుకున్నారు ఈ వసంతోత్సవానికి ఎమ్మెల్యే పార్థసారథి, ఎమ్మెల్సీ బిటి నాయుడు, ఎమ్మెల్సీ మధుసూదన్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు క్లబ్ ప్రెసిడెంట్ మల్లికార్జున మాట్లాడుతూ ఈ క్లబ్బు 1925–2025 ఈరోజుకి వంద రోజులు పూర్తి చేసుకుందని అన్నారు ఆధోనికి సెకండ్ బాంబే పేరు ఉంది అలాగే ఈ క్లబ్ నందు టెన్నిస్ కోర్టు, షటిల్ కోర్టు, రీడింగ్ బుక్స్, వసతి ఉందని ఆయన అన్నారు ఈ క్లబ్ లో చాలామంది డాక్టర్లు, లాయర్లు , రాజకీయ ప్రముఖులు,ఉదయం సాయంత్రం వేళలు షటిలాడుతూ ఆడుతూ ఉన్నారన్నారు అలాగే ఈ క్లబ్ కి ఎటువంటి ఎలెక్షన్ ఉండవని ఆయన అన్నారు మొట్టమొదటిసారిగా 1925లో వ్యాపారస్తులు,అడ్వకేట్లు, ప్రముఖ రాజకీయ నాయకులు 8 మందితో ఈ క్లబ్ ప్రారంభమైందన్నారు నేటికీ చాలామంది సభ్యులు ఉన్నారు అన్నారు తర్వాత మర్చంట్ క్లబ్ గా ఏర్పడిందన్నారు ఈ క్లబ్ లో రీడింగ్ రూమ్ లో బుక్స్ చదివి చాలామంది విద్యావంతులైనారన్నారు

**డి.ఎస్.పి హేమలత మాట్లాడుతూ** ఆధునికి ఈ క్లబ్ లో ఉన్నటువంటి రీడింగ్ బుక్స్ చదివి ఇంకా చాలామంది విద్యావంతలు కావాలని ఆమె సూచించారు అలాగే ఆదోనికి మీరందరూ కలిసి పూర్వ వైభవం తీసుకురావాలని అన్నారు రెండో బొంబాయి గా పేరు తీసుకురావాలని ఆమె సూచించారు

**ఆదోని ఎమ్మెల్యే పార్థసారథి మాట్లాడుతూ** ఈ క్లబ్ కు వంద సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందరరేగా ఈ క్లబ్ అభివ ృద్ధికి పాటుపడిన వారందరికీ ధన్యవాదములు. అలాగే ఆదోని అంటే ఒక చరిత్ర ఆ చరిత్రను మనము మరిచిపోరాదన్నారు గతంలో ఆదోని మొట్టమొదటి మున్సిపాలిటీగా పేరుపొందింది అన్నారు అలాగే రెండో బొంబాయి గా పేరు ఉంది అన్నారు అలాగే ఆదోనిలో గతంలో చాలా రైస్ మిల్లు ఆయిల్ మిల్లులు ఫ్యాక్టరీలు ఉండేవని వాటి ద్వారా వ్యాపారాలు బాగా జరిగేవి అని రానురాను ఫ్యాక్టరీలు, ఆయిల్ మిల్లులు, కోదారి మిల్లులు మూసి వేయడం వల్ల ఆదోనికి ఎటువంటి ఆదాయం లేక వెనకబడిపోయిందన్నారు అందుకోసం మన అందరం కలిసి కూర్చొని ఆదోని ని అభివ ృద్ధి చేసుకోవాలంటే ఏం చేయాలి అనే విషయాన్ని మనము మాట్లాడుకోవాలి ఆదోనిని మనము జిల్లా చేసుకోవాలి జిల్లా చేసుకుంటే మన ఆదోని కి పూర్వ వైభవం వస్తుందన్నారు ఇప్పుడు సాధించలేకపోతే మనము ఇంకెప్పుడు జిల్లాను



సాధించలేమన్నారు అలాగే నాలుగు మండలాలుగా సాధించుకోవాలన్నారు అందుకోసం మీ అందరి సహాయం సహకారం కావాలని ఆయన కోరారు మనకు జిల్లా ఏర్పడితే మనకు రావాల్సిన నిధులు కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వం జనాభా ప్రతిపాదికంగా విడుదల చేస్తారు మనం ఆదోని అన్ని రకాలుగా అభివ ృద్ధి చేసుకోవచ్చు నిధులు లేకపోతే మనము అభివ ృద్ధి చేయలేకపోతున్నామన్నారు అలాగే ఈ నెల 18 నుంచి అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్న వేళ నేను అసెంబ్లీలో మాకు ఆదోనిని జిల్లాగా ప్రకటించాలని నాలుగు మండలాలకు విభజించాలని మంత్రులను డిప్యూటీ సీఎంను ముఖ్యమంత్రి కోరుతాను అన్నారు

**ఎమ్మెల్సీ బిటి నాయుడు మాట్లాడుతూ** ఈ క్లబ్ కు సహాయ సహకారం అందిస్తామని బీటి నాయుడు అన్నాడు క్లబ్బుకు ఏ సమస్య వచ్చినా దగ్గరకు వస్తే వెంటనే పరిష్కరిస్తానన్నారు ఈ కార్యక్రమంలో కురువ సంఘం చైర్మన్ దేవేంద్రప్ప, డి.ఎస్.పి హేమలత, మున్సిపల్ చైర్మన్ లోకేశ్వరి, దేవిశెట్టి ప్రకాష్, రాయచోటి సుబ్బయ్య, శ్రీకాంత్ రెడ్డి, చంద్రకాంత్ రెడ్డి, అడ్వకేట్ హరినాథ్ రెడ్డి మరియు వివిధ ప్రముఖ సంఘ నాయకులు పాల్గొన్నారు

## అంటరానితనం పై అవగాహన సదస్సు

### కులవివక్ష, దాడులు, అంటరానితనంపై సెప్టెంబర్ 15న కెవిపియస్ సదస్సు.



ఆదోని అర్బన్ పల్లె వెలుగు సెప్టెంబర్ 7 కర్నూలు జిల్లా పశ్చిమ ప్రాంతమైన ఆదోని రెవిన్యూ డివిజన్ ఏరియాలో దళితుల పట్ల చూపుతున్న కులవివక్ష, అంటరానితనం, జరుగుతున్న దాడులు, దౌర్జన్యాలు, హత్యలు, అత్యాచారాలకు వ్యతిరేకంగా కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం ఆధ్వర్యంలో ఆదోని పట్టణంలో ఉన్న ఎన్జీవో హాల్లో జిల్లా స్థాయి సదస్సును సెప్టెంబర్ 15 నిర్వహిస్తున్నట్లు కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి ఆనందబాబు తెలియజేశారు. ఆదివారం ఆదోని పట్టణంలోని స్థానిక ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ఎదురుగా ఉన్న ఫంక్షన్ హాల్లో కెవిపియస్ మండల కార్యదర్శి బి తిక్కప్ప అధ్యక్షతన ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కెవిపియస్ జిల్లా ప్రధాన కార్యదర్శి యం డి ఆనంద్ బాబు మాట్లాడుతూ 75 సంవత్సరాల రాజ్యాంగం అమలు అనంతరం కూడా నేటికీ రాజ్యాంగపు హక్కులను దళితులకు అమలు చేయడం లో పాలకవర్గాలతో పాటు అధికారులు పూర్తిగా విఫల మాయ్యారన్నారు. అంటరానితనాన్ని నిర్మూలించాల్సిన భాధ్యత తమది కాదన్నట్లు వ్యవహరిస్తున్నారన్నారు. వాటిపై సామాజిక తరగతుల్లో మరింత చైతన్యం కల్పించి ఉద్యమించేందుకై సెప్టెంబర్ 15 న ఆదోని లో జిల్లా స్థాయి సదస్సు ను నిర్వహిస్తున్నామని సదస్సు కు దళితులతో పాటు అంటరానితనాన్ని నిర్మూలించాలనుకునే ప్రతి ఒక్కరూ హాజరు కావాలని కోరారు. సమావేశం లో కెవిపియస్ మాజీ జిల్లా ఉపాధ్యక్షులు పి యస్ గోపాల్, జిల్లా సహాయ కార్యదర్శి చిన్న మారయ్య, జిల్లా కమిటి సభ్యులు వీరేష్, మండల ఉపాధ్యక్షులు పరమేష్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# అప్పుల బాధతో ఆత్మహత్య చేసుకున్న రైతు కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి

## ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం

రుద్రవరం. పల్లె వెలుగు : రుద్రవరం మండలం కోటకొండ గ్రామంలో అప్పుల బాధతో ఆత్మహత్య చేసుకున్న రైతు జంగిటి నారాయణ కుటుంబానికి వెంటనే ఆర్థిక సహాయం చేసి ప్రభుత్వం కుటుంబాన్ని ఆదుకోవాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి టి. రామచంద్రుడు, మండల అధ్యక్ష కార్యదర్శులు, అధ్యక్షత కార్యదర్శులు గురిడి ,కేశాలు మరియు మండల నాయకులు నాగేశ్వరరావు, మల్లేష్, నారాయణ చంద్ర తదితరులు ప్రభుత్వాన్ని కోరారు. ఆదివారం వారు మాట్లాడుతూజంగిటి నారాయణ ఉన్న5 ఎకరాల సొంత పొలంతో పాటు, అదనంగా మరో 4 ఎకరాలు కౌలుకు తీసుకొని గత ఐదు ఆరు సంవత్సరాల నుండి సాగు చేసుకుని జీవనం సాగించేవాడని, వ్యవసాయ పెట్టుబడుల అవసరాలన్ని నిమిత్తం సుమారు 20 లక్షల వరకు అప్పులు చేసుకుని, పండిన పంటలకు సరైన రేటు లేకపోవడం, దిగుబడి తక్కువ రావడం మూలంగా చేసిన అప్పులు చెల్లించలేకపోయాడు. సంవత్సరాల నుండి పంటలు పండిస్తూ ఉన్న వ్యవసాయం కోసం చేసే పెట్టుబడులు విపరీతంగా పెరుగుతున్నాయి కానీ ప్రభుత్వాలు సకాలంలో పండిన పంటకు మద్దతు ధర కల్పించి ప్రభుత్వాలు కొనుగోలు చేయడం లేకపోవడం మూలంగా అప్పుల పైన వడ్డీలకు వడ్డీలు పెరిగి , చివరికి అప్పుల భారంతో మానసికంగా క



ృంగిపోయి, అప్పులు ఇచ్చిన వారి ముందు తల ఎత్తుకొని తిరగలేక గడ్డి మందు తాగి చనిపోయాడు. అందువల్ల అతనిభార్య లక్ష్మీదేవి మరియు పిల్లలు వీధిన పడే పరిస్థితి ఉన్నది. కావున రాష్ట్ర ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకొని వెంటనే వారి కుటుంబానికి 10 లక్షల రూపాయలు ఆర్థిక సహాయం చెల్లించి వారి కుటుంబాన్ని ఆదుకోవాలని కోరారు. అలాగే రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వాలు అనుసరిస్తున్నటువంటి విధానాల మూలంగా వ్యవసాయ పెట్టుబడులు విపరీతంగా పెరిగిపోయి, సకాలంలో మద్దతు ధరలు మద్దతు ధరలు ప్రభుత్వాలు అమలు జరపకపోవడం మూలంగా మధ్య దళారుల దోపిడీకి అను నిత్యం రైతులు గురి అవుతూ, తక్కువ రేట్లకు అమ్ముకొని నష్టపోతున్నారు. ఫలితంగా ఐతాంగం అప్పులు రెట్టింపు అవుతున్నవి. కావున రాష్ట్రంలో మరిన్ని రైతుల ఆత్మహత్యలు పెరగకుండా ఉండేందుకై ప్రభుత్వాలు రైతాంగం పండించిన అన్ని రకాల పంటలను స్వామినాథన్ కమీషన్ సూచన ప్రకారం మద్దతు ధరలు నిర?యించి ప్రభుత్వాలే రైతుసేవ కేంద్రాల ద్వారా కొనుగోలు చేసి రైతులు నష్టపోకుండా ఆదుకోవాలని, అప్పుల బారి నుండి రైతాంగాన్ని ఆదుకునేందుకు రైతుల పంట రుణాలన్నింటినీ రద్దు చేయాలని ప్రభుత్వాలను కోరారు.

## అనుమతులు లేని మట్టి వాహనాలు పట్టివేత.



మహానంది, పల్లె వెలుగు మహానంది మండలం గాజులపల్లె గ్రామ సమీపంలోని అంకిరెడ్డి చెరువులో అనుమతులు లేకుండా అర్ధరాత్రి ఎర్ర మట్టిని తరలిస్తున్న వాహనాలను మహానంది ఎస్సై ఎన్ రామ్మోహన్ రెడ్డి అదుపులోకి తీసుకున్నారు.ఆదివారం ఆయన మాట్లాడుతూ.. ఎలాంటి అనుమతులు లేకుండా అంకిరెడ్డి చెరువులో టిప్పర్ల ద్వారా మట్టి తరలించే ఆరు వాహనాలను అదుపులోకి తీసుకొని స్టేషన్కు తరలించామన్నారు. మైనింగ్ శాఖకు సమాచారం అందజేశామన్నారు. పరిశీలన అనంతరం వాటిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

# ఉల్లి రైతులను అడ్డం పెట్టుకొని వైసీపీ నేతలు డ్రామాలు ఆడుతున్నారు..

## రాష్ట మంత్రి టి.జి భరత్

## ఎన్ని కుట్రలు పన్నినా వైసీపీని ప్రజలు నమ్మరు

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** ఉల్లి రైతులను అడ్డం పెట్టుకొని వైసీపీ నేతలు డ్రామాలు ఆడుతున్నారని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి భరత్ అన్నారు. ఉల్లి ధరల విషయంలో వైసీపీ వైఖరిని ఖండిస్తూ ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. తమ ప్రభుత్వం క్వింటం ఉల్లిని రూ.1200 కొనుగోలు చేస్తుందని ఇదివరకే సీఎం చంద్రబాబు నాయుడు ప్రకటించినట్లు గుర్తు చేశారు. అయినప్పటికీ వైసీపీ నేతలు ఈ విషయంలో రాజకీయం చేస్తున్నారని అన్నారు. క్షేత్ర స్థాయిలో ఏమైనా ఇబ్బందులు ఉంటే రైతులకు నష్టం లేకుండా చూసుకునేందుకు ప్రభుత్వం అన్నివిధాలా చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. గడిచిన ఎన్నికల్లో ప్రజలు ఛీ కొట్టినా వైసీపీ నాయకులకు ఇంకా బుద్ధిరాలేదన్నారు. ఒకవైపు సంక్షేమ కార్యక్రమాలు అమలుచేస్తూ, మరోవైపు రాష్ట్రాన్ని అభివృద్ధి చేసేందుకు సీఎం చంద్రబాబునాయుడు అహర్నిశలు కష్టపడుతున్నారన్నారు. ఇది చూసి తట్టుకోలేని వైసీపీ నాయకులు ప్రతి విషయాన్ని రాజకీయం చేసేందుకు డ్రామాలు ఆడుతున్నారని మండిపడ్డారు. వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు 5 ఏళ్లు రైతులను పట్టించుకోలేదన్నారు. ఇప్పుడు ఏపని లేకుండా కేవలం రైతులను అడ్డం పెట్టుకొని ప్రభుత్వంపై బురదజల్లేందుకు ఇష్టానుసారంగా మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. ఉల్లి సమస్యను సీఎం చంద్రబాబు నాయుడు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారన్నారు. వైసీపీ అంటే డ్రామా.. డ్రామా అంటే వైసీపీ అని ఆయన ఎద్దేవా చేశారు. ఎలాంటి సమస్య లేకున్నా ఏదో ఉన్నట్టు సృష్టించడంలో వైసీపీ నేతలు ఆరితేరారని మంత్రి టి.జి భరత్ పేర్కొన్నారు. పేపర్ ఉంది కదా అని ఇష్టానుసారంగా వ్యాఖ్యలు చేయడం సరైంది కాదన్నారు. తమ ప్రభుత్వం చేస్తున్న మంచి పనులను ప్రజలు గమనిస్తూ ఉన్నారన్నారు.



# మండలం పేరు నిలబెట్టాలి..

### టిడిపి మండల అధ్యక్షులు పల్లెపాడు రామిరెడ్డి..

### సివిల్ కానిస్టేబుల్ గా ఎన్నికైన నాడిగేని హనుమంతు రెడ్డి ని సన్మానించిన ఎస్సై, పల్లెపాడు రామిరెడ్డి

**కోసిగి, సెప్టెంబర్ - 07 (పల్లెవెలుగు):** మండలంలోని యువత ప్రభుత్వ ఉద్యోగాలు సాధించి కోసిగి మండల పేరును రాష్ట్రస్థాయి, జిల్లాస్థాయిలో నిలబెట్టాలని కోసిగి ఎస్సై హనుమంత రెడ్డి, టిడిపి మండల అధ్యక్షులు పల్లెపాడు రామిరెడ్డిలు అన్నారు. కోసిగిలోని ఆరో వార్డుకు చెందిన నాడిగేని కోసిగయ్య ఈరమ్మ దంపతుల కుమారుడు నాడిగేని హనుమంతు రెడ్డి మొన్న విడుదలైన కానిస్టేబుల్ ఫలితాలలో సివిల్ కానిస్టేబుల్ గా ఎన్నిక కావడంతో ఆదివారం కోసిగి పోలీస్ స్టేషన్ లో ఎస్ఐ హనుమంత రెడ్డి, టిడిపి మండల అధ్యక్షుడు పల్లెపాడు రామిరెడ్డి పూలమాల శాలువాతో యువకుడిని సన్మానించారు. అనంతరం వారు మాట్లాడుతూ గతంలో ఎన్నడు లేని విధంగా కోసిగి మండలం నుంచి 16 మంది యువతీ, యువకులు కానిస్టేబుల్ లకు ఎంపీక కావడం హర్షించేదగ్గ విషయమని అక్షరాస్యతలో వెనుకబడిన కోసిగి మండలం నుంచి ప్రభుత్వ ఉద్యోగాల్లో కోసిగి యువతీ యువకులు రాణిస్తున్నారని ఇలాగే ప్రభుత్వ ఉద్యోగాలు సాధించి మండలానికి మంచి పేరు తీసుకురావాలని వారు అన్నారు.



# అన్నదానమే మహాదానం..

### అర్లబండ పీఠాధిపతి మర్రిస్వామి తాత..

### టిడిపి మండల అధ్యక్షుడు పల్లెపాడు రామిరెడ్డి

### భక్తులకు అన్నదానం ఏర్పాటు..

**కోసిగి, సెప్టెంబర్ - 07 (పల్లెవెలుగు):** అన్ని దానాలకెల్లా అన్నదానమే మహాదానమని అర్లబండ మఠం పీఠాధిపతి మరిస్వామి తాత అన్నారు. ఆదివారం పౌర?మి పురస్కరించుకొని కోసిగిలోని ఉరుకుంద రోడ్డులో వెలసిన శ్రీ సద్గురు జోయిషి కృష?మ్మవ్వ పుణ్యాశ్రమం లో కోసిగి టిడిపి మండల అధ్యక్షులు పల్లెపాడు రామిరెడ్డి భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ముందుగా ఆశ్రమంలో ఆర్లబండ మఠం పీఠాధిపతి మర్రిస్వామి తాతకు భారీ గజమాల శాలువ కప్పి సన్మానం చేశారు. అనంతరం ఆయన దీవెనలు అందుకొని భక్తులకు ఆశ్రమంలో టిడిపి మండల అధ్యక్షులు పల్లెపాడు రామిరెడ్డి భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. అనంతరం పల్లెపాడు రామిరెడ్డిని ఆర్లబండ పీఠాధిపతి మర్రిస్వామి తాత శాలువా పూలమాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆర్లబండ మఠం పీఠాధిపతి భక్త శిష్యులు తదితరులు ఉన్నారు.



# మహానంది క్షేత్రంలో ఆలయం మూసివేత.



**మహానంది, పల్లె వెలుగు** మహానంది పుణ్యక్షేత్రంలో ఆదివారం మధ్యాహ్నం 1.30 గంటలకు ఆలయ తలుపులను మూసివేశారు. రాహుగ్రస్త సంపూర? చంద్రగ్రహణం సందర్భంగా వేద పండితులు, అర్చకుల సూచనల మేరకు ఆలయ ఏఈవో మధు పర్యవేక్షణలో మూసివేయడం జరిగింది. ముందుగా సంప్రదాయం ప్రకారం దేవతా మూర్తులందరికీ మధ్యాహ్న నైవేద్యాలను వైదిక సాంప్రదాయాలను అనుసరిస్తూ సమర్పించారు. ఈ సందర్భంగా ఆలయ వేదపండితులు రవిశంకరఅవధాని మాట్లాడుతూ.. చంద్రగ్రహణంవల్ల భక్తులకు దేవతా దర్శనాలను నిలిపివేయడం జరిగిందన్నారు. సోమవారం ఉదయం ఆలయశుద్ధి, సంప్రోక్షణ, సుప్రభాతసేవలు, మహామంగళహారతులు, బాలభోగం సమర్పించిన తర్వాత భక్తులను దైవదర్శనాలకు అనుమతి ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ పర్యవేక్షకులు అంబటి శశిధర్ రెడ్డి, టెంపుల్ ఇన్స్పెక్టర్ నాగమల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ కార్మిక సంఘంలో 50 కుటుంబాలు దళితులు చేరిక



**సి బెళగల్ పల్లెవెలుగు సెప్టెంబర్ 7** పోలకల్ గ్రామంలో దళితులు దాదాపు 50 కుటుంబాలు వ్యవసాయ కార్మిక సంఘంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆవుల శేఖర్, జిల్లా కార్యదర్శి యమ్ నబిరసూల్ లు ప్రత్యేక ఆహ్వానితులుగా హాజరయ్యారు.ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం నియోజకవర్గ కార్యదర్శి శేషు కుమార్ ఆధ్వర్యంలో పోలకల్ గ్రామస్థులు ఎపి వ్యవసాయ కార్మిక సంఘంలో చేరారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి బెలగల్ మండలం మాజీ ఏఐఎస్ఎఫ్ నాయకులు యువరాజు నాయకత్వం వహించారు ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆవుల శేఖర్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో దళితులు,గిరిజనులు,వెనుకబడిన వర్గాలు అనాదిగా పేదరికం అనుభవిస్తున్నారని,డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ప్రకారం హక్కులు పేదల దరిచేరడంలేదని, స్వాతంత్రం వచ్చి 79 సంవత్సరాలు కావస్తున్నా,పేదరికం రోజురోజుకు పెరుగుతున్నదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.గ్రామీణ ప్రాంతాల్లో ఇప్పటికి అంటరానితనం,వివక్ష,పోలేదని, దళితులపై దాడులు హత్యలు, అత్యాచారాలు పెరిగిపోతున్నాయన్నారు.బీజేపీ అనుబంధ సంఘాలు గ్రామాల్లోకి వచ్చి సంఘ్ పరివార్ పేరుతో మతాలు, కులాలు,ప్రాంతాల మధ్య చిచ్చులు పెట్టాలనే ప్రయత్నం చేస్తున్నారని, అలాంటి వారి పట్ల అప్రమతంగా ఉండాలన్నారు.గ్రామాల్లో పనులు లేక పేదలు ఇతర ప్రాంతాలకు వలసలు పోతున్నారని, వున్న గ్రామాల్లోనే పనులు కల్పించేలా ఉపాధి హామీ చట్టం ఉన్నప్పటికీ, కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం ఈ చట్టాన్ని ఎత్తి వేయాలనే దుర్మార్గపు ఆలోచనలు చేస్తున్నదని అన్నారు.గ్రామాల్లో పి జి,ఎంబీఏ చదువుకున్న వారికి కూడా ఉద్యోగాలు రాక ఉపాధి హామీ పనులు చేసుకొని వారి కుటుంబాలు పోసిస్తున్నారని అన్నారు. నిరుద్యోగులను ఆదుకుంటున్న ఉపాధి హామీకి ఇప్పటికి 8 వారాల పెండింగ్ బకాయిలు పెట్టడం ఏమిటని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.ఇప్పటికి గ్రామీణ కష్ట జీవులకు ఇంటి నివాసాలు లేక తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నా,కూటమి ప్రభుత్వం ఇళ్ల స్థలాలు ఇవ్వకుండా దాటావేత వైఖరి అవలంబిస్తున్నదని అన్నారు.దళితులు నివసించే ప్రాంతాల్లో మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయడం లేదని,విద్య,వైద్యం,ఆరోగ్యం,పౌష్టికహారం వారికి అందని ద్రాక్ష అని అన్నారు.పేదల సమస్యలు పరిష్కారానికి ఉద్యమాలే శరణ్యమన్నారు.గ్రామాల్లో వ్యవసాయ కార్మిక సంఘం ఏర్పాటుఅవసరమని,వ్యవసాయ కార్మిక సంఘం నినాదమే పేదరికం నిర్మూలన, దున్నేవాడికి భూమి కావాలని, అంటరానితనం,వివక్ష నిర్మూలించాలని, కూలి రేట్లు పెంపుదల, ఇళ్ల స్థలాలు,పక్కా గృహాలు,పెన్షన్లు ఇవ్వాలని డిమాండ్ చేసిందని అన్నారు.ఎన్నికలు ముందు చంద్రబాబు నాయుడు పేదలకు గ్రామాల్లో 3 సెంట్లు,పట్టణాల్లో 2 సెంట్లు ఇంటి స్థలం ఇచ్చి,ఇంటి నిర్మాణానికి 4 లక్షల రూపాయలు ఇస్తానని చెప్పారని,ఇంతవరకు ఏ ఒక్క పేదవానికి సెంటు స్థలం కూడా ఇవ్వలేదన్నారు.కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలన్ని అమలు చేసేంతవరకు పోరాటాలు ఆగవని అన్నారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఎం నబి రసూల్, సిపిఐ మండల కార్యదర్శి బి రాజు, ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు శేషుకుమార్ లు మాట్లాడుతూ పేదల ఆత్మగౌరవం పెరగాలంటే భూములు పంచాల్సిందేనని అన్నారు. జిల్లాలో ఉన్న ప్రభుత్వ భూములు అన్ని మాయమైపోతున్నాయని,పేదలకు సెంటు భూమి కూడా పంచడంలేదన్నారు.పోలకల్ గ్రామంలో కొంతమంది యువకులు వ్యవసాయ కార్మిక సంఘం ఏర్పాటు చేసుకోవడం చాలా సంతోషమని అన్నారు. పక్క గ్రామాల్లో కూడా వ్యవసాయ కార్మిక సంఘం నిర్మాణానికి తోడ్పాటు అందించాలని కోరారు.పోలకల్ గ్రామంలో యువరాజు,దావీదు,నాగేంద్ర, రవి,ఏఫ్రామ్, దేవదాస్,రహీం లతోపాటు దాదాపు 50 కుటుంబాలు చేరడం జరిగిందని శేషు కుమార్ తెలిపారు.ఈ సమావేశం లో గూడూరు సిపిఐ మండల కార్యదర్శి బీడీలు శ్రీనివాసులు,కోడుమూరు సిపిఐ నాయకులు తిమ్మప్ప,ఏపీ చేనేత కార్మికసంఘం జిల్లా నాయకులు భాష,ఆటో యూనియన్ నాయకులు బాలు తదితరులు పాల్గొన్నారు.

## రుద్రవరం మనగ్రోమోర్ సెంటర్లో యూరియ పంపిణీ:




**రుద్రవరం.పల్లె వెలుగు :** మండల కేంద్రం రుద్రవరంలోని మన గ్రోమోర్ సెంటర్లో కోరమండల్ కంపెనీ వారి యూరియా బస్తాలను ఆదివారం రైతులకు పంపిణీ చేశారు. మన గ్రోమోర్ సెంటర్లో యూరియా పంపిణీ జరుగుతున్నట్లు సమీప గ్రామ రైతులకు సమాచారం అందడంతో యూరియా కోసం రైతన్నలు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. చిన్న ,సన్న, మధ్యతరగతి రైతన్నలు అధికంగా తరలి రావడంతో ప్రతి రైతుకు పొలం విస్తీరా?న్ని బట్టి 2 నుండి 5 బస్తాలను మన గ్రోమోర్ సెంటర్ లో వ్యవసాయ అధికారి సుమతి ఆధ్వర్యంలో మన గ్రోమోర్ మేనేజర్ రవికుమార్ ఆన్లైన్ ద్వారా పంపిణీ చేశారు. రైతులు పెద్ద సంఖ్యలో తరలి వచ్చినప్పటికీ ఎటువంటి తోపులాటలు ఘర్షణ వాతావరణం లేకుండా ప్రశాంతంగా స్టాక్ ఉన్నంతవరకు రైతులకు యూరియ పంపిణీ చేస్తున్నట్లు రవికుమార్ తెలిపారు.యూరియా తీసుకొని వెళ్లేందుకు రైతులు ట్రాక్టర్లు ఆటోల వంటి వాహనాలతో పెద్ద సంఖ్యలో తరలిరావడంతో మన గ్రోమోర్ పరిధిలోని రహదారి రద్దీ వాతావరణం తలపించింది. ప్రైవేట్ మార్కెట్ దుకాణాలలో యూరియా బస్తా 300 నుండి 500 రూపాయలు పెట్టి కొనుగోలు చేసిన రైతన్నలకు నేడు మన గ్రోమోర్ సెంటర్లో ప్రభుత్వం నిర?యించిన ధరకు యూరియాబస్తా 266 -50 రూపాయలకు పంపిణీ జరగడంతో రైతులు హర్షం వ్యక్తం చేశారు.

## ప్రజల్లో మూఢనమ్మకాలను పారద్రోలి విజ్ఞానాన్ని పెంపొందించడమే జనవిజ్ఞాన వేదిక లక్ష్యం.



**పల్లె వెలుగు నంద్యాల.** నంద్యాల పట్టణంలోని స్థానిక ఆల్ మదదు ఫౌండేషన్ కంప్యూటర్ సెంటర్ నందు ఏర్పాటుచేసిన నంద్యాల జిల్లా జనవిజ్ఞాన వేదిక ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది .ఈ కార్యక్రమంలో మహమ్మద్ మియా, రాష్ట్ర నాయకులు సురేష్, శేషాద్రి రెడ్డి, కర్నూలు జిల్లా అధ్యక్షుడు దామోదర్, జిల్లా నాయకుడు మన్సూర్ భాష, ప్రభుత్వ హోమియో వైద్యులు డా.అరుణ తదితరులు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు . ఏ రాజకీయ పార్టీకి అనుబంధంలేని జనవిజ్ఞాన వేదికను నంద్యాల జిల్లాలో బలోపేతం చేయాలనే ఉద్దేశంతో ఈ సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందని, త్వరలో నంద్యాల జిల్లాలో నూతన కమిటీని ఏర్పాటు చేస్తామని , ఉత్తమ పౌర సమాజమే జన విజ్ఞాన వేదిక లక్ష్యం అని వక్తలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దస్తగిరి పర్ల, గ్రామీణ వైద్యులు యాకూబ్ ,నాగేశ్వరరెడ్డి, శ్రీనివాస్ ప్రభుత్వ ఉపాధ్యాయులు మద్దిలేటి, సతీష్, శ్రీనివాస్ రెడ్డి, నూర్ భాషా, జయపాల్, రహంతుల్లా రమేష్ జనవిజ్ఞాన వేదిక నాయకులు వెంకటసుబ్బయ్య, శంభు ప్రసాద్, ఎస్బిఐ ఇమామ్ పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి మరియు జిల్లాస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతలకు సన్మాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఏ పి టి ఎఫ్.



**పల్లె వెలుగు నంద్యాల.** నంద్యాల జిల్లా ఆంధ్ర ప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ పక్షాన స్థానిక పద్మావతి నగర్ లోని శ్రీకృష? మందిరం లో రాష్ట్రస్థాయి మరియు జిల్లాస్థాయి ఉత్తమ ఉపాధ్యాయుల అవార్డు గ్రహీతలకు నంద్యాల జిల్లా అధ్యక్షులు ఎం. రామచంద్రారెడ్డి ప్రధాన కార్యదర్శి కె. వి .శివయ్య అధ్యక్షతన సన్మాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది . ఈ కార్యక్రమానికి నంద్యాల ఉప విద్యాశాఖ అధికారి శంకర్ ప్రసాద్ మరియు డోన్ ఉప విద్యాశాఖ అధికారి వెంకట్రామిరెడ్డి , మాజీ నంద్యాల ఉప విద్యాశాఖ అధికారి బ్రహ్మానంద రెడ్డి హాజరై రాష్ట్రస్థాయి మరియు జిల్లాస్థాయి ఉత్తమ ఉపాధ్యాయుల అవార్డు గ్రహీతల గురించి మాట్లాడుతూ నేటి సమాజంలో గురువుల యొక్క ప్రాధాన్యత ఎంతో ఉన్నదని ప్రతి ఒక్కరు కూడా ఈ సమాజం కోసం విద్యార్థుల విద్య అభివృద్ధి కొరకు పాఠశాలల అభివృద్ధి కొరకు పాటుపడి మీ పరిధిలో ఎంతో సేవ చేసి ఉంటే ఈ అవార్డులో రావడం జరిగింది. ప్రతి ఉపాధ్యాయుడు , ఉపాధ్యాయిని ఎంతో కష్టపడి విద్యార్థుల భవిష్యత్తు కోసం తమ యొక్క శక్తిని దారుపోస్తూ ఉన్నారని మాట్లాడడం జరిగింది. నేటి సమాజంలో యువత చెడు దారిలో నడుస్తున్నారని వారిని క్రమశిక్షణలో పెట్టి మంచి విద్యను అందించాలని చెప్పడం జరిగింది. అవార్డు స్వీకరించిన ఉపాధ్యాయులకు మరింత బాధ్యత పెరుగుతుందని, మీరు నేటి సమాజంలోని ఉపాధ్యాయులకు, విద్యార్థులకు ఆదర్శనీయులుగా ఉండాలని తెలియజేశారు. ప్రతి ఒక్కరూ నూతన సాంకేతికతను వినియోగించుకొని విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దాలని తెలియజేశారు. ఈ సందర్భంగా రాష్ట్రస్థాయి అవార్డు గ్రహీతలు మక్బుల్ భాష ,సుబ్బయ్య, శేష ఫణి, లక్ష్మయ్య లను అలాగే జిల్లాస్థాయి అవార్డు గ్రహీతలు తిరుపతి రెడ్డి, పాపోడు ,ఉదయ్ ప్రేమ్ కుమార్, శ్రీధర్ ,షేక్షావలి ,మొహిద్దీన్, నరసింహులు ,శివనాగేశ్వరరావు, పద్మావతి, జషిత, ఫర్జాన్ బేగం, సుదర్శన్ రెడ్డి, హుస్సేన్ సాహెబ్, నాగేంద్ర కుమార్, మల్లికార్జున అప్ప, కాసిం సాహెబ్ దాదాపు24 మంది ఉపాధ్యాయులను సన్మానించడం జరిగింది . ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా అధ్యక్షులు ఎన్. బాలనాగరెడ్డి , సుకుమాంబ కుమారి , భాస్కర్ రెడ్డి, జాకీర్ హుస్సేన్, వీరేశ్వర్ రెడ్డి, దస్తగిరి భాష ,రమేష్ బాబు ,పుల్లయ్య , రాజేష్ , వెంకట్రామిరెడ్డి ,సుబ్బారెడ్డి, శ్రీనివాసులు, మురళీధర్ రెడ్డి ,పార్థసారథి రెడ్డి, చక్రపాణి ,రాజశేఖర్, సుబ్రహ్మణ్యం, మల్లికార్జునరావు, రాములమ్మ , శైలజ, జానీ భాష , మహమ్మద్ అనీఫ్ , మహబూబ్ బాషా, మధు నాగార్జున, రాజేష్, వెంకట రాముడు తదితరులు పాల్గొన్నారు.

# యూరియా కొరత అవాస్తవం



**పాణ్యం, సెప్టెంబర్ 7, పల్లె వెలుగు:** రైతులకు ఎన్డీఏ ప్రభుత్వం యూరియా అందించడం లో విఫలమైందని పాణ్యం మండల వైసీపీ నాయకులు చేసిన ఆరోపణలను టిడిపి లీగల్ సెల్ కార్యదర్శి లాయర్ బాబు ఖండించారు.టిడిపి నాయకులు యూరియా కొరత సృష్టిస్తున్నారని విమర్శ హాస్యాస్పద మన్నారు.పారదర్శకంగానే యూరియా పంపిణీ కార్యక్రమం జరుగుతుందన్నారు. పాణ్యం నియోజవర్గంలో జరుగుతున్న అభివృద్ధి చూడలేకనే విమర్శిస్తున్నారు అని అన్నారు.రాష్ట్రానికి లక్షల టన్నులు యూరియా తీసుకురావడంలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం సఫల మయింది అన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సంపద సృష్టించి అభివృద్ధి సంక్షేమ పథకాలు ఇవ్వడంలో చంద్రబాబు నాయుడుకి సాటి లేరన్నారు.రాష్ట్రంలో ఎన్నికల ముందు ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలు అమలు చేసి రాష్ట్ర కూటమి ప్రభుత్వం మాట నిలబెట్టుకుందన్నారు. రాష్ట్ర ప్రజలు చంద్రబాబు నాయుడు పై నమ్మకముతోనే వైసిపి పార్టీకి ప్రతిపక్ష హోదా లేకుండా చేశారన్నారు.

## బస్సు బైక్ ఢీ .. వ్యక్తికి తీవ్ర గాయాలు.






**మహానంది, పల్లె వెలుగు** మహానంది మండల పరిధిలోని నంద్యాల -గిద్దలూరు జాతీయ రహదారి నల్లమల్ల ఘాట్ రోడ్డులో బస్సును ద్విచక్రం వాహనం ఢీకొనడంతో వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. ఆదివారం ప్రయాణికుల వివరాల మేరకు.. గిద్దలూరు నుంచి నంద్యాల మండలం పెద్ద కొట్టాల గ్రామానికి చెందిన వెంకటేశ్వర్లు ద్విచక్ర వాహనంపై నంద్యాలకు వస్తున్నారన్నారు. అదే సమయంలో నంద్యాల నుంచి గిద్దలూరు కు వెళ్తున్న పల్లె వెలుగు బస్సును శ్రీ సర్వ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయం సమీపంలోని నల్లమల్ల ఘాట్ రోడ్డులో ఢీకొన్నాడని తెలిపారు. ఈ ప్రమాదంలో అతనికి తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే నంద్యాల ఆసుపత్రికి తరలించారు. దీంతో వాహనాల రాకపోకలకు సుమారు రెండు గంటల పాటు తీవ్ర అంతరాయం ఏర్పడడంతో మహానంది పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని వాహనాల రాకపోకలను పునరుద్ధించారు. ఈ ఘటనపై మహానంది ఎస్సై ఎన్ .రామ్మోహన్ రెడ్డి విచారణ చేపడుతున్నామన్నారు.



# “రైతన్నకు అండగా వైయస్సార్సీపీ”






**సెప్టెంబర్ 09న “అన్నదాత పోరు” కార్యక్రమానికి వైసీపీ పిలుపు...**

**- అన్నదాత గోడును పట్టించుకోని దుర్మార్గపు కూటమి ప్రభుత్వం...**

**- ఎరువుల బ్లాక్ మార్కెట్ పై “అన్నదాత పోరు” ధర్నా కార్యక్రమానికి వైసీపీ పిలుపు...**

**- పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించి, అధిక వర్షాలకు పంట నష్టపోయిన రైతులకు ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించాలని వైసీపీ డిమాండ్...**

**- ఆదోని సబ్ కలెక్టర్ కార్యాలయం దగ్గర రైతులతో కలిసి వైయస్సార్సీపీ ధర్నా...**

( పల్లె వెలుగు న్యూస్ ) పెద్దకడుబూరు మండలం సెప్టెంబర్ 07 :- వైఎస్సార్సీపీ కేంద్ర కమిటీ పిలుపుతో మంత్రాలయం ఎమ్మెల్యే వై బాలనాగిరెడ్డి ఆదేశాల మేరకు “అన్నదాత పోరు” అనే పోస్టర్ ను వైయస్సార్సీపీ జిల్లా ఉపాధ్యక్షులు వై ప్రదీప్ రెడ్డి బీమా నిలయంలో ఆదివారం వైసీపీ నాయకులు, కార్యకర్తల సమక్షంలో పోస్టర్ విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ యూరియా బ్లాక్ దందాతో పాటు రైతుల సమస్యల విషయంలో నిర్లక్ష్య ధోరణి ప్రదర్శిస్తున్న కూటమి ప్రభుత్వంపై నిరసనగా వైఎస్సార్సీపీ అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ఈనెల 9వ తేది మంగళవారం రాష్ట్రవ్యాప్తంగా అన్ని ఆర్డీఓ కార్యాలయాల ఎదుట “అన్నదాత పోరు” అనే ఆందోళన కార్యక్రమం చేపట్టడం జరుగుతుందని, అందులో భాగంగానే ఆదోని సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట చేపట్టనున్న”అన్నదాత పోరు” ఆందోళన కార్యక్రమానికి నియోజకవర్గ పరిధిలోని రైతులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్దఎత్తున పాల్గొనాలని ప్రదీప్ రెడ్డి ప్రజలకు పిలుపునిచ్చారు. రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర లేక రైతులు తల్లడిల్లిపోతున్నారని, ఉల్లి రైతులను ప్రభుత్వమే ఆదుకోవాలని, కూటమి నాయకులే యూరియాను బ్లాక్ మార్కెట్ కు తరలించి రైతులకు యూరియా కొరతను స ృష్టించారని పలు రకాల డిమాండ్ లతో రైతు పోరు కార్యక్రమం చేపడుతున్నట్టు తెలిపారు. రైతులకు బాసటగా నిలిచేది ఒక్క వైయస్సార్సీపీ మాత్రమే అని ధీమా వ్యక్త పరిచారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి పురుషోత్తం రెడ్డి, జిల్లా కార్యదర్శులు విశ్వనాథ రెడ్డి, ఈరన్న, వైసీపీ నాయకులు నారాయణ రెడ్డి, పూజారి రాఘవేంద్ర, నారాయణపురం గురురాజ గౌడ్, కార్యకర్తలు మరియు రైతులు తదితరులు పాల్గొన్నారు...

## 150 మందికి ఉచిత కంటి వైద్య పరీక్షలు



దొర్నిపాడు సెప్టెంబర్ 7 పల్లెవెలుగు న్యూస్ మండల కేంద్రమైన దొర్నిపాడు గ్రామంలో ఆదివారం ఆర్ఎంపీ వైద్యులు నాగేంద్ర ఆధ్వర్యంలోభగవాన్ శ్రీ సత్య సాయి బాబా వారి శతజయంతి వేడుకలలో భాగంగా గంగవరం క ృషా?రెడ్డి రాధిక దంపతులచే ఆయుష్ యోగ సేవా సమితి నిర్వాహకులు కంటే ఆనంద్ గురూజీ నేత ృత్వంలో ఏర్పాటుచేసిన ఉచిత కంటి వైద్య శిబిరము నందు 150 మందికి పరీక్షలు నిర్వహించి వారిలో 42 మందికి శుక్లము ముదిరినట్లుగా నిర్ధారించారు. చంద్రబాబు డాక్టర్ రెహమాన్ మాట్లాడుతూ పల్లెటూర్లలో కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేయించి వారికి చక్కటి చూపు ప్రసాదించాలని ఆలోచన వచ్చిన క ృషా?రెడ్డి దంపతులను అభినందించారు,ఎంపికైన వారిని రెండు దఫాలుగా హాస్పిటల్లో శుక్లాం ఆపరేషన్ ఉచితంగా చేసి డిశ్చార్జ్ చేయడం జరుగుతుందన్నారు. అలాగే ఇతరత్రా కంటి సమస్యలు ఉన్నవారికి ఉదయానంద్ హాస్పిటల్ నందు ఉచితంగా పరీక్షలు నిర్వహించి చికిత్స చేసి ఉచితంగా మందులు ఇవ్వబడును అని తెలియజేశార ఈ కార్యక్రమంలో ఉదయానంద హాస్పిటల్ టెక్నీషియన్స్ రహీం, అశోక్, షాకీర్, జె వెంకటేశ్వర్లు, రాధిక,లింగేశ్వర నాయుడు, డాక్టర్ నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు

## రూ.22 లక్షల ఎరువుల అమ్మకాలు నిలిపివేత

### ఎరువుల కొరత సృష్టిస్తే కఠిన చర్యలు..



మహానంది, పల్లె వెలుగు మహానంది మండలంలోని గాజులపల్లె, బుక్కాపురం గ్రామాల్లోని గఫారియా, మహానందీశ్వర, బైసాని పెస్టిసైడ్స్ అండ్ ఫెర్టిలైజర్స్ ఎరువులు, పురుగు మందుల దుకాణాల్లో దాడులు నిర్వహించినట్లు మండల వ్యవసాయ అధికారి నాగేశ్వర్ రెడ్డి ఆదివారం తెలిపారు. ఆయన మాట్లాడుతూ.. ఎరువులను అధిక ధరలకు విక్రయిస్తుండటంతో 100 బస్తాల యూరియాను సీజ్ చేసినట్లు తెలిపారు. మహానందీశ్వర ఫర్టిలైజర్స్ అండ్ పెస్టిసైడ్స్ దుకాణంలో ప్రభుత్వం నిర?యించిన యూరియా ధర రూ. 266.5 కాగా 300 రూపాయలకు అధిక ధరకు విక్రయించినట్లుగా నిర్ధారించుకొని ఈసీ ఆక్ట్ 1955, ఎరువుల నియంత్రణ చట్టం 1985 ప్రకారం 6ఏ కేసు నమోదు చేసి, రూ. 26,650 విలువగల యూరియా ఎరువులు సీజ్ చేసామన్నారు. బైసాని ట్రేడర్స్, గఫారియా పెస్టిసైడ్స్ ఎరువులు, పురుగుమందుల దుకాణాలలో రూ. 22, 39,076 లక్షల విలువ చేసే 79.22 మెట్రిక్ టన్నుల కాంప్లెక్స్,యూరియా ఎరువుల అమ్మకాలను నిలుపుదల చేసినట్లు తెలిపారు. ఉన్నతాధికారులకు 6ఎ కేసు రిపోర్టు పంపిస్తామని తెలిపారు. రైతులకు ఎరువుల కొరత స ృష్టించి, ఎమ్మార్పీ ధర కంటే అధిక ధరలకు యూరియా, రసాయనిక ఎరువులను అమ్మకాలు జరిపితే వారిపై కఠిన చర్యలు తప్పవని డీలర్లను హెచ్చరించారు.ఈ తనిఖీలో కర్నూలు విజిలెన్స్ అండ్ ఎనోఫోర్స్మెంట్ ఎస్ఐ వెంకట ప్రసాద్,సిబ్బంది పాల్గొన్నారు.

## తాగుడుకు తండ్రి బానిసైనాడని

బండి ఆత్మకూరు పల్లె వెలుగు సెప్టెంబర్ 7 : తండ్రి తాగుడు కు బానిసైనాడని జీవితం పై విరక్తి చెంది ఆత్మహత్య చేసుకున్న సంఘటన బండి ఆత్మకూరు పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న భోజనం గ్రామంలో జరిగింది. ఎస్సై జగన్మోహన్ కథనం మేరకు వివరాలు ఈ విధంగా ఉన్నాయి. భోజనం గ్రామానికి చెందిన బండపల్లి నాగరాజు అనే వ్యక్తి తన భార్య చనిపోయినదని అప్పటినుండి నాగరాజు తాగుడుకు బానిస అయ్యాడని ఎస్ఐ పేర్కొన్నారు. తన తండ్రి తాగుడుకు బానిస కావడంతో సహించలేని అతని కుమారుడు సుమంత్ గత నెల 19వ తేదీన పురుగుల మందు తాగాడని, చికిత్స నిమిత్తం నంద్యాల ప్రభుత్వాసుపత్రికి తరలించగా, అక్కడినుండి మెరుగైన చికిత్స కొరకు కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించడం జరిగిందని అన్నారు. చికిత్స పొందుతూ కోల్కొనలేక ఆదివారం సుమంత్ చనిపోవడం జరిగిందని, ఈ మేరకు ఫిర్యాదు ఇచ్చిన రిపోర్టు మేరకు బండి ఆత్మకూరు పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ వివరించారు.

## శిరివెళ్ళ గ్రోమోర్ సెంటర్లో యూరియ పంపిణీ:

### బారులు తీరిన రైతన్నలు. ప్రశాంతంగా పంపిణీ చేసిన మన గ్రోమోర్ మేనేజర్ మహేశ్వరరెడ్డి:



శిరివెళ్ళ : పల్లె వెలుగు –మండల కేంద్రంలోని శిరివెళ్ళ మెట్ట వీరారెడ్డి పల్లె రస్తావైపు గల మన గ్రోమోర్ సెంటర్లో కోరమండల్ కంపెనీ వారి యూరియా బస్తాలను ఆదివారం రైతులకు పంపిణీ చేశారు. మన గ్రోమోర్ సెంటర్లో యూరియా పంపిణీ జరుగుతున్నట్లు సమీప గ్రామ రైతులకు సమాచారం అందడంతో యూరియా కోసం రైతన్నలు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. చిన్న సన్న మధ్యతరగతి రైతన్నలు అధికంగా తరలి రావడంతో ప్రతి రైతుకు పొలం విస్తీరా?న్ని బట్టి రెండు నుండి ఐదు బస్తాలను మన గ్రోమోర్ సెంటర్ మేనేజర్ మహేశ్వర రెడ్డి ఆన్లైన్ ద్వారా పంపిణీ చేశారు. రైతులు పెద్ద సంఖ్యలో తరలి వచ్చినప్పటికీ ఎటువంటి తోపులాటలు ఘర్షణ వాతావరణం లేకుండా ప్రశాంతంగా స్టాక్ ఉన్నంతవరకు రైతులకు యూరియ పంపిణీ చేస్తున్నట్లు మహేశ్వర రెడ్డి తెలిపారు. యూరియా తీసుకొని వెళ్లేందుకు రైతులు ట్రాక్టర్లు ఆటోల వంటి వాహనాలతో పెద్ద సంఖ్యలో తరలిరావడంతో మన గ్రోమోర్ పరిధిలోని రహదారి రద్దీ వాతావరణం తలపించింది. ప్రైవేట్ మార్కెట్ దుకాణాలలో యూరియా బస్తా 300 నుండి 500 రూపాయలు పెట్టి కొనుగోలు చేసిన రైతన్నలకు నేడు మన గ్రోమోర్ సెంటర్లో ప్రభుత్వం నిర?యించిన ధరకు యూరియాబస్తా 266 –50 రూపాయలకు పంపిణీ జరగడంతో రైతులు హర్షం వ్యక్తం చేశారు.

## క్రమశిక్షణ, సెల్ఫ్ డిఫెన్స్ కు కరాటే ఉపయోగం : నీలం మధు ముదిరాజ్..

**సక్సెస్ శోటోకాన్ కరాటే 11వ రాష్టస్థాయి చాంపియన్ షిప్ - 2025 పోటీలు ప్రారంభించిన నీలం..**

**నీలంకు ఘన స్వాగతం పలికి, సన్మానించిన నిర్వాహకులు, కరాటే పోటీదారులు..**

**నిర్వహకులను అభినందించి సన్మానించిన నీలం..**




మెదక్ సెప్టెంబర్ 07 పల్లె వెలుగు ప్రతినిధి: స్వీయ క్రమశిక్షణ, సెల్ఫ్ డిఫెన్స్ కు కరాటే విద్య ఎంతో ఉపయోగపడుతుంది అని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ అన్నారు.ఆదివారం చేవెళ్ల నియోజకవర్గం శంకర్పల్లి మున్సిపాలిటీ మోకీల పరిధిలోని పిఆర్ఆర్ గార్డెన్స్ లో ముఖ్య నిర్వాహకుడు టీ కుమార్ మరియు స్పాన్సర్ మన్నె వెంకటేష్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 11వ స్టేట్ లెవెల్ సక్సెస్ శోటోకాన్ కరాటే చాంపియన్ షిప్–2025 పోటీలను ఆయన ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.ఈ సందరరేగా నీలం మధు మాట్లాడుతూ ఆత్మరక్షణ కోసం ఉపయోగపడే కరాటే విద్య వ్యాయామంగాను పనికొస్తుందన్నారు. మహిళలు తమ ఆత్మరక్షణ కోసం కరాటే ను నేర్చుకోవాలని ఆయన సూచించారు. కరాటే శిక్షణ అందిస్తూ మరియు ఎంతోమంది కరాటే సాధకులకు పోటీలు నిర్వహిస్తున్న సక్సెస్ షోటోకన్ కరాటే నిర్వాహకులు కుమార్, స్పాన్సర్ వెంకటేష్ గార్లను ఆయన అభినందించారు. రానున్న కాలంలో కరాటే సాధకులకు తన సహాయ సహకారాలు అందిస్తానని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు..



## గ్రహణం సందర్భంగా మూతపడ్డ అన్ని దేవాలయాలు

పల్లె వెలుగు రాయదుర్గం ఇంచార్జ్ ఆంజనేయులు రాయదుర్గం తాలూకాలోని అన్ని మండలాల్లో గల దేవాలయాలు చంద్రగ్రహణం సందరరేగా శనివారం మధ్యాహ్నం రెండు గంటలకే మూసి వేయడం జరిగింది చంద్రగ్రహణం రాత్రి 9:37కు మొదలై అర్ధరాత్రి రెండు గంటలకు సమయం కి ముగుస్తుందని జ్యోతిష్యులు చెప్పడంతో అన్నిచోట్ల దేవాలయాలను మూసి వేయడం జరిగింది తెల్లవారుజామున అన్ని ఆలయాలను తెరిచి శుద్ధిచేసి ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులు దర్శనం చేసుకునేందుకు అన్ని ఆలయాల్లో ఏర్పాటు చేయడం జరిగింది ఈ సందరరేగాచేస్తామని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు దాదాపు 100 సంవత్సరాలకు వచ్చే చంద్రగ్రహణం చాలా అరుదని అర్చకులు తెలిపారు కాబట్టి ప్రతి ఒక్కరు గమనించి వారి వారి ఇల్లు శుద్ధి చేసుకుని అలయలకు వెళ్లి ప్రత్యేక పూజలు చేస్తే మంచిదని అర్చకులు తెలిపారు

## ప్రజా ప్రభుత్వం దేవాలయాల అభివృద్ధికి కట్టుబడి ఉంది ఎమ్మెల్యే జిఎస్ఆర్



భూపాలపల్లి సెప్టెంబర్ 07 పల్లె వెలుగు ప్రతినిధి: రేగొండ మండల కేంద్రంలో చిట్యాలకు వెళ్లే రోడ్డులో రూ.10 లక్షలతో నూతనంగా నిర్మించిన కొడవటంచ శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి ఆర్చి(స్వాగత తోరణం) ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు హాజరై ప్రారంభించారు. ఈ సందరరేగా ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడుతూ.. సీఎం రేవంత్ రెడ్డి నేత ృత్వంలోని ప్రజా ప్రభుత్వం దేవాలయాల అభివ ృద్ధికి కట్టుబడి ఉందని, భక్తుల సౌకర్యార్థం కొడవటంచ ఆలయంలో మరిన్ని అభివ ృద్ధి పనులు చేపడుతున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. భక్తుల సహకారంతో ఆలయాన్ని మరింత వైభవంగా తీర్చిదిద్దడానికి క ృషి చేస్తామని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట కొడవటంచ ఆలయ చైర్మన్, ఈవో, భూపాలపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్, ఉమ్మడి రేగొండ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు, కాంగ్రెస్ ముఖ్య నేతలు, కార్యకర్తలు, గ్రామస్తులు ఉన్నారు.



## చంద్రగ్రహణం సందర్భంగా శ్రీ సర్వ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయం మూసివేత:



శిరివెళ్ళ :- పల్లె వెలుగు నంద్యాల ప్రకాశం రహదారిలో దారిల అడవి ప్రాంతంలో గాజులపల్లె-గిద్దలూరు రహదారిలో నల్లమలలో వెలసిన శ్రీ సర్వ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయం చంద్రగ్రహణం సందరరేగా ఆదివారం మధ్యాహ్నం అర్చకులు మూసివేశారు. అర్చకుడు రంగస్వామి మాట్లాడుతూ.. సంపూర? చంద్ర గ్రహణం అనంతరం సోమవారం వేకువ జామున ఆలయ సంప్రోక్షణ అనంతరం స్వామికి పూజలు నిర్వహించి భక్తులకు దర్శన భాగ్యం కల్పిస్తామన్నారు. దూర ప్రాంతాల నుంచి వచ్చే భక్తులు గమనించాలన్నారు.

## చంద్రగ్రహణం సందర్భంగా కోటగుళ్లు ఆలయానికి ద్వారా బంధనం



భూపాలపల్లి సెప్టెంబర్ 07 పల్లె వెలుగు ప్రతినిధి: రాహు గ్రస్త చంద్రగ్రహణం సందరరేగా ఆదివారం మధ్యాహ్నం 12 గంటలకు గణపురం మండల కేంద్రంలోని కోటగుళ్ళు ఆలయాన్ని ద్వారా బంధనం చేశారు. ఉదయం పూజా కార్యక్రమాలు నిర్వహించిన అనంతరం వేద పండితులు సూచనలతో ఆదివారం కుంభరాశిలో పూర్వాభాద్ర నక్షత్రం రాహుగ్రస్త చంద్రగ్రహణం సందరరేగా ఆలయం మూసివేశారు. గ్రహణ సమయం రాత్రి 9:57 కు ప్రారంభమై మధ్యకాలం రాత్రి 11:32 మోక్షకాలం రాత్రి 1: 27 మొత్తం పుణ్యకాలం 3 10 కాగా తెల్లవారితే సోమవారం పూర్తి సంప్రోక్షణ అనంతరం తిరిగి ఆలయాన్ని తెరవడం జరుగుతుందని యధావిధిగా పూజా కార్యక్రమాలు కొనసాగుతాయని ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు తెలిపారు.

## కళాశాల విద్యార్థినీ విద్యార్థుల యూనిఫామ్ కొరకు విరాళం ఇచ్చిన ఇ.మోహన రెడ్డి కి సన్మానం:.

**శ్రీ జి టి అర్ యమ్ జానియర్ కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాసులు.**





శిరివెళ్ళ:- పల్లె వెలుగు- స్థానిక మండల పరిధిలోని స్థానిక శ్రీ గంగుల తిమ్మారెడ్డి మెమోరియల్ ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థినీ విద్యార్థుల యూనిఫామ్ కొరకు కళాశాల ఫిజిక్స్ లెక్చరర్ పి. బాలచంద్రుడు చొరవతో అమెరికాలో నివాసముంటున్న బండి ఆత్మకూరు నివాసి ఇ. మోహన రెడ్డి 42 వేల రూపాయలు విరాళంగా అందజేశారని కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాసులు అన్నారు. వీరు గ్రామీణ విద్యార్థుల పేదరికాన్ని ద ృష్టిలో ఉంచుకొని విరాళాన్ని ప్రకటించిన సందరరేగా మన జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి గారైన బి.శంకర్ నాయక్ ముఖ్యఅతిథిగా విచ్చేసి మన గ్రామీణ ప్రాంతాల విద్యార్థులు బాగా చదివి, విద్యలో రాణించి మంచి ఉన్నతమైన స్థానాన్ని సాధించాలని విద్యార్థులకు సందేశాన్ని ఇవ్వడం మైనదని తెలిపారు. ఈ సందరరేగా డి ఐ ఈ ఓ శంకర్ నాయక్ , కళాశాల ప్రిన్సిపల్, స్టాఫ్ మరియు విద్యార్థినీ, విద్యార్థులు అందరూ క ృతజ్ఞతలు తెలియజేస్తూ ఈ విరాళాన్ని ప్రకటించిన ఇ.మోహన్ రెడ్డి ని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డి ఐ ఈ ఓ బి.శంకర్ నాయక్ , ప్రిన్సిపల్ శ్రీనివాసులు, వారి మిత్రుడు రాంప్రసాద్ గారు,లెక్చరర్లు పి.బాలచంద్రుడు, అంజయ్య చౌదరి, గోవిందస్వామి నాయక్, బాలరాజు, మహిళా లెక్చరర్లు తదితరులు, నాన్ టీచింగ్ సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.


# చీర్యాల గ్రామపంచాయతీ ఎలా అభివృద్ధి జరిగింది..!



### గ్రామ అభివృద్ధి కి నిధులు ఎక్కడివి..!
### ఫోర్జరీ సంతకాల కేసులో సెక్రటరీ యూ టర్న్?
### ఫోర్జరీ సంతకాల కారకులెవరు?
### నాటి పాలకవర్గ సభ్యులా? గ్రామ పంచాయతీ అధికారులా?

**సెప్టెంబర్ 7 పల్లె వెలుగు దినపత్రిక** మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా, కీసర మండలం చీర్యాల గ్రామపంచాయతీ అభివృద్ధి ఎలా జరిగింది? గ్రామ అభివృద్ధికి నిధులు ఎక్కడి నుంచి వచ్చాయి. ఇన్ని ఏళ్లలో జరగని అభివృద్ధి సెక్రటరీ నారాయణ గౌడ్ వచ్చిన ఏడాదిలోనే ఎలా జరిగిందని స్థానిక ప్రజలు పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. గ్రంధాలయానికి నిధులు ఎలా సమకూరాయి. నర్సరీని ఏ విధంగా అభివృద్ధి చేశారు? 2024 ఏప్రిల్ 2న నాటి పంచాయతీ కార్యదర్శి ఎల్. నారాయణ గౌడ్ ఫిర్యాదు మేరకు ఎఫ్ఐఆర్ నెంబర్ 228/2024 కీసర పోలీస్ స్టేషన్లో నమోదు అయ్యింది. ఫోర్జరీ సంతకాలతో ఇంటి నిర్మాణ అనుమతులు మంజూరైనట్లు, కోట్ల రూపాయల పంచాయతీ ఆదాయం పక్కదారి పట్టాయని స్వయంగా గ్రామ సెక్రటరీయే పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. ఫోర్జరీ సంతకాలతో ఇంటి నిర్మాణ అనుమతులు మంజూరైనట్లు, కోట్ల రూపాయల పంచాయతీ నిధులు పక్క దారి పట్టాయన్న సెక్రటరీ నారాయణ గౌడ్ ఇప్పుడు ఎందుకు యూ టర్న్ తీసుకున్నాడు. ఆ కేసు విషయంలో ఎందుకు మౌనం వహిస్తున్నాడని, సెక్రటరీ ఏమైనా డబ్బులు తీసుకొని మౌనం వహిస్తున్నాడా? అని పలు అనుమానాలకు దారి తీస్తున్నాయి. అయితే ఆ కేసు విషయంలో పోలీసులు ఎందుకు నిర్లక్ష్యం వహిస్తున్నారు. సెక్రటరీ వెనుక ఎవరు ఉన్నారు. రాజకీయ నాయకులు ఎవరైనా ఉన్నారా? అధికారులు ఎవరైనా ఉన్నారా? దర్యాప్తులో ఏమాత్రం పురోగతి జరగకపోవడం విశేషంగా మారింది.

**ఈ సెక్రటరీ మాకొద్దు..** గతంలో సెక్రటరీ నారాయణ గౌడ్ మాకొద్దు అని కలెక్టర్ కార్యాలయం లో ఎన్నోసార్లు ఫిర్యాదు చేసినా అధికారులు ఎందుకు పట్టించుకోవడం లేదు. అధికారులకు సెక్రటరీ కి ఉన్న సంబంధం ఏంటి? ఎన్నోసార్లు ఫిర్యాదు చేసిన చర్యలు తీసుకోకపోవడంలో అధికారుల్లో ఆంతర్యమేమిటని గ్రామస్తులు ప్రశ్నిస్తున్నారు.



"ఫోర్జరీ సంతకాల కేసును పోలీసులు వెంటనే దర్యాప్తు చేసి దానికి కారకులైన వారిపై చర్యలు తీసుకోవాలని, నిజమైన నిందితులను కఠినంగా శిక్షించాలను గ్రామస్థులు డిమాండ్ చేస్తున్నారు. **మరికొన్ని కథనాలతో మీ పల్లె వెలుగు దినపత్రిక....**

## ప్రజా ప్రభుత్వం విద్యార్థులకు నాణ్యమైన విద్యతోపాటు భోజనాన్ని అందించేందుకు కృషి చేస్తుంది

### తనిఖీ నిర్వహించిన ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ



**భూపాలపల్లి సెప్టెంబర్ 07 పల్లె వెలుగు ప్రతినిధి:** గణపురం మండలం గాంధీనగర్(భూపాలపల్లి) మహాత్మా జ్యోతిభాపూలే పాఠశాల(బాలికలు)ను భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు స్థానిక కాంగ్రెస్ నేతలతో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఎమ్మెల్యే విద్యార్థుల తరగతి గదుల్లో తిరుగుతూ విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందరరేగా పలువురు విద్యార్థులు వారు ఎదుర్కొంటున్న సమస్యలను ఎమ్మెల్యే ద ృష్టికి తీసుకువచ్చారు. కాంపౌండ్ గోడ, సీసీ కెమెరాలు, గ్రౌండ్ లెవలింగ్, బెంచీలు, డైనింగ్ హాల్ తదితర సమస్యలను విద్యార్థులు ఎమ్మెల్యేకు వివరించారు. సమస్యలన్నీ విన్న ఎమ్మెల్యే అట్టి అన్ని పనులను సకాలంలో పూర్తి చేసేలా చూస్తానని హామీ ఇచ్చారు. ఈ సందరరేగా ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడుతూ.. రాష్ట్రంలో అన్ని వసతి గ ృహాల్లో సీఎం రేవంత్ రెడ్డి నేత ృత్వంలోని ప్రజా ప్రభుత్వం విద్యార్థులకు నాణ్యమైన విద్యతోపాటు భోజనాన్ని అందించేందుకు క ృషి చేస్తుందని తెలిపారు. అందులో భాగంగానే విద్యార్థులకు మెస్ చార్జీలతో పాటు కాస్మోటిక్ ఛార్జీలను కూడా పెంచినట్లు ఎమ్మెల్యే గుర్తుచేశారు. విద్యార్థులు చక్కగా చదువుకొని ఉన్నత స్థాయికి ఎదిగి సమాజానికి ఉపయోగపడే విధంగా ఉండాలని సూచించారు.



## నిఘా వైఫల్యం.. ప్రభుత్వం కఠిన చర్యలు చేపట్టి..డ్రగ్స్ మాఫియా ను అరికట్టాలి..

### సిపిఎం మేడ్చల్ జిల్లా కార్యదర్శి పి.సత్యం

**సెప్టెంబర్ 7 పల్లె వెలుగు పత్రిక** డ్రగ్స్ మాఫియాను అరికట్టాలని, డ్రగ్స్ తయారీదారులపై కఠిన చర్యలు తీసుకోవాలని సిపిఎం మేడ్చల్ జిల్లా కార్యదర్శి పి.సత్యం డిమాండ్ చేశారు. దేశవ్యాప్తంగా డ్రగ్స్ సరఫరా చేస్తున్న భారీ నెట్వర్క్ మూలాలు చర్లపల్లిలోని ఓ పరిశ్రమలో మెఫిడ్రిన్ మత్తు పదార్థం తయారు చేస్తున్న ఇద్దరిని మహారాష్ట్ర పోలీసులు అరెస్టు చేసి, పరిశ్రమలో 5.96 కిలోల మెఫిడ్రిన్, 35,500 లీటర్ల రసాయనాలు, 950 కిలోల ముడిసరుకు స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటన వెలుగులోకి రావడంతో ఆదివారం చర్లపల్లి పారిశ్రామిక వాడలోని ఆ పరిశ్రమ ముందు సిపిఎం మేడ్చల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. ఈ సందరరేగా జిల్లా కార్యదర్శి పి. సత్యం మాట్లాడుతూ.. మహారాష్ట్ర పోలీసులు అరెస్టు చేసిన ఒక యువతి ద్వారా చర్లపల్లి పారిశ్రామిక వాడలో డ్రగ్స్ ఉత్పత్తి జరుగుతుందని తెలియడం తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యే విషయం అన్నారు. ఇన్స్పెక్టర్ ఆఫ్ పరిశ్రమల అధికారుల తనిఖీలు లేకపోవడం వల్ల పారిశ్రామలలో ఇలాంటి ప్రమాదకర డ్రగ్స్ ఉత్పత్తి జరుగుతుందని ఆయన తెలిపారు. రాష్ట్ర నిఘా వర్గాల వైఫల్యం బహిర్గతమైందని సిపిఎం మేడ్చల్ జిల్లా కార్యదర్శి పి.సత్యం విమర్శించారు. మన రాష్ట్ర నిఘా వర్గాల లోపాన్ని ప్రభుత్వం సీరియస్గా తీసుకోవాలని అన్నారు. రేవ్ పార్టీలు, డ్రగ్స్ పంపిణీ పై ఉక్కు పాదం మోపే రేవంత్ రెడ్డి ప్రభుత్వం మన రాష్ట్రంలో లో జరిగే డ్రగ్స్ ఉత్పత్తిని అరికట్టడానికి అంతకంటే కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రేవంత్ రెడ్డి గతంలో ప్రాతినిధ్యం వహించిన మల్కాజిగిరి పార్లమెంటు నియోజకవర్గంలో డ్రగ్స్ ఉత్పత్తి జరుగుతుండగా ఈడ్రగ్స్ వ్యాప్తిని అరికట్టేందుకు ప్రభుత్వం వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలి డిమాండ్ చేశారు. ప్రైవేటు వెంచర్స్ లో, రెసిడెన్షియల్ ఏరియాలో నడుస్తున్న పారిశ్రామలలో నిరంతరం తనిఖీలు చేయాలని కోరారు. కెమికల్, ఫార్మా మరియు అన్ని డ్రగ్స్ పరిశ్రమలో స్పెషల్ డ్రైవ్ తో తనిఖీలు చేయాలని డిమాండ్ చేశారు. జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు కోమటి రవి మాట్లాడుతూ.. డ్రగ్స్ వ్యతిరేకంగా ప్రభుత్వం గంభీరంగా వ్యవహరించాలి. యువత భవిష్యత్ను నాశనం చేస్తున్న ఈ మాఫియాను కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జి.శ్రీనివాసులు, జిల్లా కమిటీ సభ్యులు గుంటి లక్ష్మణ్, సీనియర్ నాయకులు సిహెచ్ వరప్రసాద్, జగ్గరాజు, జి.వెంకటేశ్వరరావు, ఎం.శ్రీనివాసరావు, గణేష్, శరత్, విజయ్ కుమార్, 3డి ఫోమ్ కట్ పరిశ్రమ ప్రధాన కార్యదర్శి ఆదాం క ృషా?రెడ్డి, కంపెనీ కార్మికులు, ఈసీ నగర్ అసోసియేషన్ నాయకులు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## వైభవంగా మహారాజు యువసేన గణనాథుడి శోభ యాత్ర



**సెప్టెంబర్ 7 పల్లె వెలుగు దినపత్రిక.** కీసర: కీసర గ్రామంలోని కాముని కంత మహారాజ్ యువసేన ఆధ్వర్యంలో గణనాథుని శోభయాత్ర అంగరంగ వైభవంగా జరిగింది. శనివారం మహారాజ్ యువజన సంఘం సభ్యులు నిర్వహించిన లడ్డు వేలంపాటలో దాన్నోళ్ల రాంబాబు లడ్డును దక్కించుకోగా పండ్లను తుడుం కిషోర్ దక్కించుకున్నారు. అనంతరం నిమజ్జన కార్యక్రమంకు విచ్చేసిన అతిధులకు శాలువాలతో ఘనంగా సత్కరించారు. కాముని కంత నుంచి మొదలైన శోభయాత్ర సాంస్క ృతిక కార్యక్రమాలు బ్యాండ్ మేళాలతో న ృత్యాలు చేసుకుంటూ తరలి వెళ్లారు.

## దేశంలో జర్నలిస్టుల హక్కుల సాధనలో ముందంజలో ఎన్ యుజె(ఐ) విజయవంతంగా ముగిసిన రెండు రోజుల జాతీయ మహాసభలు.




**భూపాలపల్లి సెప్టెంబర్ 07 పల్లె వెలుగు ప్రతినిధి:** దేశంలో జర్నలిస్టుల హక్కుల సాధనలో ఎన్ యుజె(ఐ) ముందుందని నేషనల్ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్స్ (ఇండియా) ప్రతినిధులు ప్రకటించారు. ఎన్ యుజె(ఐ) జాతీయ కార్యవర్గ సమావేశాలు శని ఆదివారాలలో విజయవాడలో ఎన్ యుజె(ఐ) జాతీయ అధ్యక్షుడు సురేష్ శర్మ అధ్యక్షతన జరిగాయి. ఎన్ యుజె(ఐ) సెక్రటరీ జనరల్ త్రియుగ్ నారాయణ తివారీ, జాతీయ కార్యదర్శి మెరుగు చంద్రమోహన్, టీఎస్ జెయు తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు పురుషోత్తం నారగౌని, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోకల అనిల్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందరరేగా వారు మాట్లాడుతూ..., దేశంలో జర్నలిస్టులు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని అన్నారు. ముఖ్యంగా జర్నలిస్టుల రక్షణ కోసం సమగ్ర చట్టాన్ని తీసుకురావాలని డిమాండ్ చేశారు. మీడియా స్వేచ్ఛపై ప్రజల్లో అవగాహన రావాల్సి ఉందని అభిప్రాయపడ్డారు. మీడియా స్వేఛను హరించే శక్తుల పట్ల ప్రభుత్వాలు కఠినంగా వ్యవహరించాలని తీర్మానించారు. ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియాను కలిపి విస్త ృతమైన అధికారాలతో కేంద్ర ప్రభుత్వం మీడియా కౌన్సిల్ ను ఏర్పాటు చేయాలని కోరారు. ఈ సమావేశానికి తెలంగాణ రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి 25 మంది ప్రతినిధులు హాజరయ్యారు. టీఎస్ జేయు రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ పావుశెట్టి శ్రీనివాస్,రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ తడక సుధాకర్, భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు ఎడ్ల సంతోష్, ప్రధాన కార్యదర్శి దొమ్మటి రవీందర్ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు సిహెచ్ ఉదయధీర్, మేడ్చల్ జిల్లా సీనియర్ నాయకులు ఎండి. రియాజ్,మహిళా విభాగం ఉపాధ్యక్షురాలు పోచంపల్లి రజిత,కోరుట్ల నియోజకవర్గ అధ్యక్షులు శ్రీనివాస్.ఈ సమావేశానికి దేశంలోని 19 రాష్ట్రాల నుంచి ఎన్ యుజె(ఐ) ప్రతినిధులు హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో టిఎస్ జెయు జిల్లా ఉపాధ్యక్షులు,వలి,గట్టు రవీందర్,జిల్లా సహాయ కార్యదర్శి క్యాతం వెంకటేశ్వర్లు,జిల్లా సంయుక్త కార్యదర్శులు కడపాక రవి,మారపెల్లి చంద్రమౌళి,పల్నాటి రాజు తదితరులు పాల్గొన్నారు.

## కన్న కొడుకే కాల యముడు



**నాగర్ కర్నూలుసెప్టెంబర్ 7 పల్లె వెలుగు దినపత్రిక:** కల్వకుర్తి పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో కన్న తండ్రి అనే విచక్షణ కోల్పోయి హత్య చేశాడు. ఆపై బ్లేడుతో తల, మొండెం వేరు చేసి తండ్రి కొడుకుల బంధానికే మాయని మచ్చలా ఉండిపోయింది. ఇందుకు సంబంధించిన పూర్తి వివరాలు కల్వకుర్తి డివిజన్ డిఎస్పీ సాయి రెడ్డి వెంకట్ రెడ్డి ఆదివారం సాయంత్రం డీఎస్పీ కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి వివరాలను వెల్లడించారు. కల్వకుర్తి పట్టణంలో వాసవి నగర్లో నివాసం ఉంటున్న చేగుంట బాలయ్య ( 75)కు ఇద్దరు కుమారులు . కొంతకాలంగా కొడుకు బీరయ్య తండ్రి బాలయ్య కు వివాదాలు ఉన్నట్టు సమాచారం. ఈనెల 4 న తండ్రి కొడుకు పొలం దగ్గర గొడవ పడడంతో క్షణికా వేశానికి గురైన బీరయ్య తండ్రిని బలంగా కట్టెతో కొట్టడంతో అక్కడికక్కడే మ ృతి చెందాడు. అనంతరం అంజి అనే సహచరుడితో మ ృత దేహాన్ని కారు డిక్కీలో వేసుకొని చింతపల్లి వాగు దగ్గరికి వెళ్ళాక అక్సల్ బ్లేడుతో తల, మొండెం వేరు చేసి దుందుభి వాగులో పడేశారని డిఎస్పీ తెలిపారు. మ ృత దేహం కోసం వాగులో గజ ఈతగాళ్లు, డ్రోన్ల సహాయంతో గాలింపు చర్యలు చేపట్టి మ ృత దేహాన్ని వెలికి తీశారు. పోస్టుమార్టం నిమిత్తం తల, మొండెం ను కల్వకుర్తి ప్రభుత్వ ఆస్పత్రికి తరలించమన్నారు. నిందితులపై కేసు నమోదుచేసి రిమాండ్ కు తరలించినట్టు డీఎస్పీ తెలిపారు. ఈ కేసును ఇంత త్వరగా చేదించిన పోలీసులను డీఎస్పీ అభినందించారు.

## కలెక్టరేట్ ముట్టడిని విజయవంతం చేయండి

### ఎమ్మార్పీఎస్ మండల ఇన్చార్జి రేణుకుంట్ల సంపత్ మాదిగ



**మొగుళ్ళపల్లి పల్లెవెలుగు ప్రతినిధి సెప్టెంబర్07** జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోనిమొగుళ్ళపల్లి మండలంలోని వివిధ గ్రామాలలో పద్మశ్రీ అవార్డు గ్రహీత మందక ృష? మాదిగ ఆదేశానుసారంగా సోమవారం జరగబోయే మహాధర్నా కార్యక్రమానికి మండలంలోని వివిధ గ్రామాలలో జన సమీకరణ కోసం ముఖ్యఅతిథిగా ఎమ్మార్పీఎస్ మండల ఇంచార్జ్ రేణుకుంట్ల సంపత్ మాదిగ హాజరై పర్లపల్లి గ్రామం, అంకుసాపురం గ్రామాలలో పాల్గొని పెన్షన్ దారుల ను ఉద్దేశించి మాట్లాడుతూ పెన్షన్ దారులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడక ముందు రెండువేల రూపాయలు ఉన్న పెన్షన్ను 4వేలకు అలాగే నాలుగు వేల ఉన్న పెన్షన్ను 6000 రూపాయలు పెంచుతామని మాట ఇచ్చి అధికారంలోకి వచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం 20 నెలలు గడుస్తున్న ఇవ్వకపోవడం సిగ్గుచేటు అని ఆయన అన్నారు ఇకనైనా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి పెన్షన్లు పెంచాలని పంచనీయెడల తెలంగాణ రాష్ట్ర మొత్తం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీపై యుద్ధం చేపడుతామని హెచ్చరించారు అలాగే మండలంలోని పెన్షన్ దారులు సోమవారం కలెక్టరేట్ ముట్టడికి వేలాదిగా తరలివచ్చి విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు మంగళపల్లి శ్రీనివాస్ మాదిగ, దొమ్మేటి ఓదెల మాదిగ, మాజీ సర్పంచ్ పర్లపల్లి, మండల నాయకులు జీడి సంపత్ మాదిగ, ఎమ్మార్పీఎస్ గ్రామ అధ్యక్షుడు అశోక్ మాదిగ, భగత్ మాదిగ, పెన్షన్ దారులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు



## పెద్ద దిక్కు కోల్పోయిన కుటుంబానికి కుట్టు మిషన్ వితరణ



**కల్వకుర్తి సెప్టెంబర్ 7 పల్లె వెలుగు దినపత్రిక:** నాగర్ కర్నూలు జిల్లా కల్వకుర్తి మండల తాండ్ర గ్రామానికి చెందిన లస్కర్ శ్రీనివాస్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించిన సంగతి విధితమే. భార్య ముగ్గురు పిల్లలు ఉన్నారు. ఆమెకు ఉపాధి కల్పించాలని భావించి గోలి .సురేందర్ రెడ్డి, సుదర్శన్ రెడ్డి లు రూ.23000 గల కుట్టు మిషన్ ఆమెకు ఆదివారం గ్రామంలో అందజేశారు. ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిఆదేశం మేరకు పిల్లలకు హాస్టల్ వసతి, స్కూల్ ఫీజులకు సహకరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాయితి శ్రీనివాస్ రెడ్డి, ఎట్టి .బాల జంగయ్య, జహంగీర్, బాలకిష్టి, లాలు, కూన క ృష?య్య, అల్లాజీ, లస్కర్ శివ పాల్గొన్నారు.

## తండ్రి పై తనయుడు కత్తెరతో దాడి



**భూపాలపల్లి సెప్టెంబర్ 07 పల్లె వెలుగు ప్రతినిధి:** జిల్లా కేంద్రంలోని కారల్ మార్క్స్ కాలనీలో ఆదివారం కుటుంబ కలహాల నేపథ్యంలో కొడుకు కార్తీక్ తన తండ్రి నరసింహమూర్తిపై కత్తెరతో దాడి చేశాడు. ఈ దాడిలో తీవ్రంగా గాయపడిన నరసింహమూర్తిని భూపాలపల్లిలోని స్థానిక 100 పడకల ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. డాక్టర్లు తెలిపిన ప్రకారం ఆయన ప్రాణాపాయం నుంచి బయటపడ్డారు

# చంద్రగ్రహణం కారణంగా ఆలయద్వారాలు మూసివేత



శ్రీశైలం సెప్టెంబర్ 7 (పల్లె వెలుగు ఏర్పడనున్న చంద్రగ్రహణం కారణంగా మధ్యాహ్నం గం.1.00 ఆలయద్వారాలు మూసివేయబడ్డాయి. ఈ కార్యక్రమములో కార్యనిర్వహణాధికారి శ్రీ యం. శ్రీనివాసరావు, శ్రీస్వామివారి ప్రధానార్చకులు శివప్రసాద్ స్వామి, పలువురు అర్చకస్వాములు, వేదపండితులు, ఆలయ సహాయ కార్యనిర్వహణాధికారి యం. హరిదాసు, స్వామివారి ఆలయ పర్యవేక్షకులు యం. రవికుమార్, అమ్మవారి ఆలయ పర్యవేక్షకులు జి. రవి, ముఖ్యభద్రతాధికారి బి. శ్రీనివాసరావు, పలువురు సిబ్బంది. పాల్గొన్నారు. కాగా చంద్రగ్రహణం ఈ రోజు రాత్రి గం.9.56 ని.లకు ప్రారంభమై రాత్రి గం.1.26కు ముగుస్తుంది. ఆలయ వేళల మార్పు కారణంగా ఈ రోజు మధ్యాహ్నం వరకు భక్తులందరికీ శ్రీ స్వామివారి అలంకారదర్శనం మాత్రమే కల్పించబడింది. స్వామివారి స్పర్శదర్శనం పూర్తిగా నిలుపుదల చేయబడింది. అదేవిధంగా ఆలయములోని అన్నీ ఆర్జితసేవలు, పరోక్షసేవలు, శ్రీస్వామివారి అమ్మవార్ల కల్యాణోత్సవం పూర్తిగా నిలుపుదల చేయబడ్డాయి. ఇదేవిధంగానే సాక్షిగణపతి, హాటకేశ్వరం-ఫాలధార పంచధార, శిఖరేశ్వరం మొదలైన పరివార ఆలయాల ద్వారాలను కూడా మూసివేయడం జరిగింది. రేపు (08.09.2025) ఉదయం గం.5.00 లకు ఆలయ ద్వారాలను తెరచి ఆలయశుద్ధి, సంప్రోక్షణ జరిపించిన తరువాత శ్రీ స్వామి అమ్మవార్లకు ప్రాతకాల పూజలు జరిపించబడతాయి. అనంతరం గం.7.30 నుండి శ్రీస్వామిఅమ్మవార్లకు మహామంగళహారతులను జరిపించడం జరుగుతుంది. మహామంగళహారతుల సమయం నుండే అనగా ఉదయం గం. 7.30ల నుండి మధ్యాహ్నం గం.2.15 వరకు భక్తులందరికీ శ్రీ స్వామి వారి అలంకార దర్శనం కల్పించబడుతుంది. సెప్టెంబరు 8 వ తేదీ నాటికి ఆన్లైన్



నందు శ్రీ స్వామి వారి స్పర్శదర్శనం టికెట్లు పొందిన భక్తులకు మరియు విరామదర్శనం టికెట్లు పొందిన భక్తులకు మధ్యాహ్నం గం.2.15 నుండి సాయంకాలం గం.4.00 వరకు శ్రీ స్వామివారి స్పర్శదర్శనం కల్పించబడుతుంది. తిరిగి సాయంకాలం గం.5.30 నుండి గం.9.00 వరకు అలంకార దర్శనాలు కొనసాగించబడతాయి. ఆన్లైన్ ద్వారా శ్రీ స్వామి వారి స్పర్శదర్శనం టికెట్లు పొందిన భక్తులకు మరియు విరామ దర్శనం టికెట్లు పొందిన భక్తులకు రాత్రి గం.9.00 నుంచి స్పర్శదర్శనాలు కల్పించబడుతాయి.

## ఈనెల 9 న కెంకెరలో మారమ్మ జ్యోతుల ఉత్సవాలు



అమరాపురం పల్లె వెలుగు న్యూస్ సెప్టెంబర్ 07: మండల పరిధిలోని కెంకెర గ్రామం లో బుడ్డజ గారి వడ్డెర హట్టి నందు శ్రీ మారమ్మ దేవి జ్యోతుల ఉత్సవ కార్యక్రమాలు ఈనెల 9 న నిర్వహిస్తున్నట్లు శ్రీ మారమ్మ దేవి ఆలయ ముఖ్యస్తులు యజమానులు వడ్డే నాగరాజు, వడ్డే బంగారి హనుమంతరాయప్ప, వడ్డే శ్రీనివాస్, వడ్డే రవిచంద్ర, వడ్డే గోపి తెలిపారు. వారు మాట్లాడుతూ గ్రామంలోని ప్రతి ఇంటి నుంచి మారమ్మ దేవికి అమరాపురం మెయిన్ రోడ్డు మట్టి పొలిమేర గట్టుమీద అమ్మవారికి ముఖ్యంగా గ్రామంలోని మహిళలు పెద్ద ఎత్తున జ్యోతుల ప్రదర్శన తో మొక్కులు తీర్చుకుంటారని ఈ కార్యక్రమం మారమ్మ దేవి ఉత్సవాల్లో ప్రధాన కార్యక్రమంగా వారు తెలిపారు. ఆరమ్మ దేవి జ్యోతుల ఉత్సవాలకు అత్యధికంగా ప్రజలు పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కావాలని బుడ్డప్ప గారి వడ్డెర హట్టి యజమానులు కోరారు.

## వశిష్ట ఉమెన్స్ వెలోర్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు : సంస్థ ప్రధాన కార్యదర్శి దేవి



విజయవాడ చీఫ్ బ్యూరో సెప్టెంబర్ 7 పల్లె వెలుగు వశిష్ట ఉమెన్స్ వెలోర్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో విజయవాడ ఆటోనగర్ మురికివాడ ప్రాంతంలో పాఠశాల విద్యార్థుల కోసం ఆదివారం సాయంత్రం 4 నుండి 6 గంటల వరకు విద్యార్థులకు ఉచితంగా ట్యూషన్ క్లాసులు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా వశిష్టసంస్థ వ్యవస్థాపకురాలు లక్ష్మి, కార్యదర్శి దేవి మాట్లాడుతూ సంస్థ ప్రారంభం నుండి సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. అందులో భాగంగా మురికివాడలోని స్కూల్ విద్యార్థులకు ఉచితంగా ప్రతి ఆదివారం ట్యూషన్ నిర్వహిస్తు న్నామన్నారు. మా సంస్థ రాబోయే రోజుల్లో మరిన్ని సేవా కార్యక్రమంలో నిర్వహిస్తామని సమాజ సేవయే పరమావధిగా సేవా కార్యక్రమాలు సంస్థ చేపడుతుందని ప్రధాన కార్యదర్శి దేవి అన్నారు.

# కార్మికుడి మృతిపై కేటీఆర్ ఆరా..!

### ఫోన్‌లో మృతుని కుటుంబాన్ని పరామర్శించిన కేటీఆర్
### అందోళన చెందవద్దు ఆదుకుంటామని హామీ
### పిల్లల పేర్లపై డబ్బలు అందిస్తామని భరోసా
### గతంలో జీతాల ఇబ్బందులు లేవని తెలిపిన మృతుని తల్లి

ములుగు జిల్లా బ్యూరో, సెప్టెంబర్ 07(పల్లె వెలుగు ములుగు మున్సిపాలిటీలో పనిచేస్తూ పెండింగ్ వేతనం రాకపోవడంతో కార్మికుడు మైదం మహేశ్ పురుగుల మందు తాగి ఇటీవల మృతి చెందిన విషయం తెలిసిందే. కార్మికుడి మృతిపై బీఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరా తీశారు. ఈ మేరకు రెడ్‌కో మాజీ చైర్మన్ వై సతీశ్‌రెడ్డి కేటీఆర్ ఆదేశాల మేరకు ఆదివారం మాధవరావుపల్లిలోని మృతుని ఇంటికి చేరుకొని పరామర్శించారు. విషయాన్ని కేటీఆర్‌కు ఫోన్‌లో తెలియజేయగా కేటీఆర్ మృతుని తల్లితో మాట్లాడి మైదం మహేశ్ చనిపోవడానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. ఈ మేరకు మృతుని తల్లి కేటీఆర్‌తో ఫోన్ మాట్లాడుతూ గత 6 నెలలుగా వేతనం రాకపోవడంతో మనస్థాపంలో మృతి చెందాడని తెలియజేశారు. తన కొడుకుకు నలుగురు ఆడపిల్లలు కాగా గతంలో ఒక పాపకు గతంలో జ్వరంతో ఆ సమయంలో కూడా సైతం జీతం రాలేదని ఆమె తెలియజేసింది. పిల్లల కోసం తిప్పలు పడితే ఒక రెండు వేలు మాత్రమే ఇచ్చారని, ఆ సమయంలో అవి సరిపోక బిడ్డ చనిపోయిందని వారికి వివరించారు. ఆరు నెలలగా జీతం పైసలు ఇవ్వకుండా ఇబ్బందులు చేస్తూ స్మశానంలో పనిచేయించారని, ఇంట్లో భార్య పిల్లలు, తిండి టికాన లేక అవస్థలు పడ్డారని వాపోయింది. కొన్ని రోజుల క్రితం మరో బిడ్డకు జ్వరం వస్తే బయట రెండు వేల రూపాయలు బాకీ తెచ్చి దావాఖానలో చూపించాడని, జీతం కోసం తిరిగి తిరిగి బాధకు గురైన నా కొడుకు మున్సిపాలిటీ వాళ్ళు స్మశాన వాటిక కోసం కొట్టమని ఇచ్చిన గడ్డి మందును తాగి చనిపోయాడని తల్లి తెలిపింది. దీంతో కేటీఆర్ మనసు చెలించిపోయి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. కుటుంబానికి బీఆర్ఎస్ పార్టీ తరుపున అండగా ఉంటామని హామీ ఇచ్చారు. కేసీఆర్ తరుపున ముగ్గురు ఆడబిడ్డలను ఆదుకుంటామని, పార్టీ తరుపున పిల్లల పేర్లపై ఆర్థిక సాయం అందిస్తామని చెప్పారు. రెండు రోజులో సతీశ్‌రెడ్డితో సాయం అందిస్తారని అధైర్యపడవద్దని ధైర్యంగా ఉండాలని ఆయనచెప్పారు. గతంలో ఇలాంటి ఇబ్బందులు ఉండేవా అని కేటీఆర్ అడిగిన అడిగిన ప్రశ్నకు ఆమె సమాధానం ఇస్తూ క్రమంలో మహేశ్ తల్లి గతంలో ఇలా జీతం ఇబ్బందులు లేవని, ఆరు నెలల నుండి తన కొడుకు చేసిన కష్టం పైసల కోసం గోస పడ్డాడని ఆమెతెలిపింది. అనంతరం ఎంజీఎం



లో తీసిన వీడియో గురించి మృతుని అన్న కుమార్తె మైదం జ్యోతి, సతీశ్‌రెడ్డి దృష్టికి మైదం మహేశ్‌తో చనిపోయే ముందు ఎవరు లేని సమయంలో వచ్చి వీడియో తీయించుకున్నారని,

నీళ్ళు అనికొని మందు తాగినట్లు కట్టు కథలు చెప్పించారని ఆమె తెలిపింది. తామంతా ఆ సమయంలో దావాఖానలోనే ఉన్నామని, రెండు, మూడు రోజుల నుండి నీళ్ళు కావాలని అడుగుతుండే వాడని, ఈ క్రమంలో కిరిటి, రఘు అనే ఇద్దరు వచ్చి తన బాబాయ్ అయిన మహేశ్‌తో వారికి అనుకూలంగా మాటలు మాట్లాడించుకొని వీడియోను తీశారని, జీతం రాకపోవడం, వారు పెట్టిన ఇబ్బందుల వల్లనే చనిపోయాడని తెలిపారు. స్పందించిన సతీశ్‌రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం కేటీఆర్ ఆదేశాల మేరకు పార్టీ తరుపున సాయం అందిస్తామని, మహేశ్ కుటుంబానికి న్యాయం జరిగే వరకు ప్రభుత్వంతో కొట్లాడుతామని సతీష్ రెడ్డి కుటుంబానికి భరోసా కల్పించారు .

## జిల్లాలో ఇంతవరకు 76 వేల 177 మెట్రిక్ టన్నుల ఎరువులు పంపిణీ
## ప్రస్తుతం అందుబాటులో 2 వేల 400 మెట్రిక్ టన్నులు యూరియా - జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి



ఏలూరు,చీఫ్ బ్యూరో సెప్టెంబర్,7:పల్లె వెలుగు జిల్లాలో ప్రస్తుత ఖరీఫ్ సీజన్ కు ఇప్పటివరకు 76 వేల 177 మెట్రిక్ టన్నుల ఎరువులు రైతులకు అందించడం జరిగిందని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి చెప్పారు. సెప్టెంబర్, 10, 13 వ తేదీలలో మరో వెయ్యి మెట్రిక్ టన్నుల యూరియా జిల్లాకు రానున్నదన్నారు. ప్రస్తుతం జిల్లాలో 2 వేల 400 మెట్రిక్ టన్నుల యూరియా, 2 వేల 982 మెట్రిక్ టన్నుల డిఏపి , 4 వేల 612 మెట్రిక్ టన్నుల ఎంఓ పి , 13 వేల 320 మెట్రిక్ టన్నుల ఎన్ పి కె, 5 వేల 715 మెట్రిక్ టన్నుల ఎస్.ఎస్.టి., మొత్తం కలిపి 29 వేల 029 మెట్రిక్ టన్నుల ఎరువులు అందుబాటులో ఉన్నాయన్నారు. జిల్లాలోని రైతులకు ఎటువంటి ఎరువులు కొరత లేకుండా జిల్లా యంత్రాంగం చర్యలు తీసుకుంటుందన్నారు. ఎప్పటికప్పుడు మార్కెఫెడ్, వ్యవసాయ, సహకార శాఖాధికారులను అప్రమత్తం చేయడంతో జిల్లాలో ఎరువులు పంపిణీలో ఎటువంటి సమస్యలు లేకుండా రైతులకు సజావుగా ఎరువులు అందిస్తున్నామన్నారు.

## జంపన్న వాగులో జనగామ జిల్లా వాసి గల్లంతు...!



ములుగు జిల్లా బ్యూరో, సెప్టెంబర్ 7 ( పల్లె వెలుగు ) ములుగు జిల్లా తాడ్వాయి మండలం మేడారం సమ్మక్క సారలమ్మ దర్శనానికి వచ్చిన ఓ భక్తుడు ఆదివారం జంపన్న వాగులో మునిగి మృతి చెందాడు. స్థానికుల కథనం ప్రకారం జనగామ జిల్లాకు చెందిన కన్నెగంటి మనీష్ శనివారం రాత్రి తన స్నేహితులతో కలిసి మేడారం వచ్చాడు. ఆదివారం ఉదయం జంపన్న వాగులో ఊరట్టం వెళ్లే బ్రిడ్జి వద్ద స్నానం చేస్తుండగా అకస్మాత్తుగా నీటిలో మునిగిపోయాడు. స్నేహితులు ఎంత వెతికినా దొరక్కపోవడంతో ఈ విషయం తహసీల్దార్ సురేష్ బాబు, సెకండ్ ఎస్ఐ మధుకర్కు తెలియజేయగా, ఎన్ డి ఆర్ ఎఫ్ బృందాల సహాయంతో గాలింపు చర్యలు చేపట్టినా మృతదేహం దొరకలేదు. చివరికి మేడారానికి చెందిన వట్టం రమేష్, మల్లెల ప్రణయ్, పూసల రవి తదితరులు గాళాలు వేసి, ఐదు గంటల కష్టపడి మనీష్ మృతదేహాన్ని బయటకు తీశారు. పోలీసులు మృతదేహాన్ని ములుగు ప్రభుత్వ జనరల్ ఆస్పత్రికి తరలించి పోస్టుమార్టం అనంతరం వారి కుటుంబానికి మృతదేహాన్ని పోలీసులు అప్పగించారు.



## అడవుల్లోని చెట్ల కొమ్మలకు కాకుండా కరెంటు తీగలకు వేలాడుతున్న పక్షుల గూళ్ళు



ములుగు జిల్లా బ్యూరో, సెప్టెంబర్ 7 ( పల్లె వెలుగు అడవుల్లోని చెట్లపైకాకుండా, కరెంటు తీగలపై తమ గూళ్ళను కట్టుకున్న పక్షులు అందరినీ ఆశ్చర్యానికి గురి చేస్తున్నాయి. ములుగు జిల్లాలో ఏటూరు నాగారం అభయారణ్యంలో తాడ్వాయి మండలం కొండపర్తి గ్రామం పరిసరాల్లో ఈ అరుదైన దృశ్యం కనిపించింది. సాధారణంగా పక్షులు భారీ వృక్షాల్లో, చెట్ల కొమ్మలకు తమ గూళ్ళను కట్టుకోవడం సహజం.కానీ ఇక్కడి పక్షులు మాత్రం చెట్లకు బదులుగా విద్యుత్ తీగలను ఆశ్రయించాయి. గాలికి ఊగుతూ, వర్షం తట్టుకుని, కరెంటు తీగలపైనే తమ ఆవాసాన్ని ఏర్పరుచుకోవడం చూసి గ్రామస్తులు ఆశ్చర్యపోతున్నారు. శత్రువుల నుండి రక్షణ కోసం..చెట్లలో గూళ్ల కడితే పాములు, కోతులు, ఇతర జంతువులు వాటిని ధ్వంసం చేస్తాయి. కానీ తీగలపై కడితే ఎవ్వరూ చేరలేరు. కరెంటు తీగలు వారినిరక్షిస్తున్నాయనే భావనతో పక్షులు ఈ నిర?యం తీసుకుని ఉండవచ్చు అని పక్షి ప్రేమికులు విశ్లేషిస్తున్నారు. ఈ గూళ్ళను కట్టినవి బయట పెద్దయ్య పక్షులు (బయా వీవర్ బర్డ్స్). గడ్డి, తాటి తంతువులతో నేసినట్టుగా గూళ్ళను కట్టడం వీటి ప్రత్యేకత. ఇప్పుడు విద్యుత్ తీగలపై గూళ్ళ కట్టడం ద్వారా తమ తెలివితేటలను మళ్లీ నిరూపించుకున్నాయి. మనుషుల మాదిరిగానే పక్షులు కూడా పరిస్థితులకు అనుగుణంగా మార్పు చెందుతున్నాయి. ప్రతీ సమస్యకు పరిష్కారం కనుగొనవచ్చని ఈ పక్షులు మనకు పాఠం నేర్పిస్తున్నాయి.

## ప్లాస్టిక్ వాడకం పూర్తిగా నిషేధం - మున్సిపల్ కమిషనర్ కిషోర్



ఆళ్లగడ్డ ప్రతినిధిసెప్టంబర్ 7,పల్లె వెలుగు ఆళ్ళగడ్డ పురపాలక సంఘం పరిధిలో ప్లాస్టిక్ వేస్ట్ మ్యానేజ్మెంట్ రూల్స్ 2016 ప్రకారం ప్లాస్టిక్ వాడకం ను పూర్తిగా నిషేదించడమైనది కాబట్టి ఎవరైనా ప్లాస్టిక్ ను ఉపయోగించిన అపరాద రుసుము తోపాటు చట్టపరమైన కేసులు నమోదు చేస్తామని ఆళ్ళగడ్డ మునిసిపల్ కమిషనర్ కిషోర్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆళ్లగడ్డ పురపాలక సంఘం పరిధిలోని వీధి వ్యాపారులు సూపర్ ప్లాస్టిక్ ను వినియోగించినయెడల మొదటిసారి 2500/- అపరాధ రుసుము, రెండవసారి 5000/- అపరాధ రుసుము విధించడం, ప్లాస్టిక్ ను సీజ్ చేయడంతో పాటు వ్యాపారము రద్దు చేయడము జరుగుతుందన్నారు. అలాగే షాపులు, నిర్వహణ సంస్థలు, అంగల్లు, వ్యాయారకేంద్రాలు, ఇన్స్టిట్యూట్స్ అన్నిరకాల వ్యాపారములు సూపర్ ప్లాస్టిక్ వినియోగించినయెడలమొదటిసారి 20,000/- అపరాధ రుసుము,రెండవసారి 40,000/- అపరాధ రుసుము, విధించడం, ప్లాస్టిక్ ను సీజ్ చేయడంతో పాటు వ్యాపారము రద్దు చేయడము అలాగే సంబందిత అధికారులు ద్వారా కేసు నమోదు చేస్థామని ఆయన తెలిపారు.

# రెగ్యులర్ డీఈవో ను నియమించి ప్రభుత్వ విద్యను పరిరక్షించాలి

### - అఖిలభారత విద్యార్థి సమైక్య ( ఏఐఎస్ఎఫ్ ) జిల్లా కార్యదర్శి కుమ్మరి సాగర్ డిమాండ్

ములుగు జిల్లా బ్యూరో, సెప్టెంబర్ 7 ( పల్లె వెలుగు )ములుగు జిల్లాకు రెగ్యులర్ డిఈఓ ను నియమించాలని అఖిలభారత విద్యార్థి సమైక్య ( ఏఐఎస్ఎఫ్ ) ములుగు జిల్లా కౌన్సిల్ డిమాండ్ చేస్తూ ములుగు జిల్లా కేంద్రంలో గాంధీ పార్కు దగ్గర మీడియా సమావేశం నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ ములుగు జిల్లా కార్యదర్శి కుమ్మరి సాగర్ మాట్లాడుతూ జిల్లాలోవిద్యా రంగం సమస్యలు పట్టించుకోవడంలో నిర్లక్ష్యం చేస్తూ ములుగు జిల్లా విద్యాపరంగా చాలా వెనుక పడుతుంది అని ఆయన అన్నారు. అదేవిధంగా విద్యార్థుల సమస్యలు పట్టించుకునే అధికారులే కరువైపోతున్నారు మారుమూల ప్రాంతంలో పాఠశాలలకు వెళ్ళని చాలామంది ఉపాధ్యాయులు ఉన్నారు అని వారు గుర్తు చేశారు కాబట్టి రెగ్యులర్ డీఈఓ ను వెంటనే నియమిస్తే జిల్లాలో ఉన్న పాఠశాలలను తనిఖీ చేసి విద్యార్థుల సమస్యలు అడిగి తెలుసుకొని పరిష్కరించే దిశగా ముందుకు వెళ్తారని సమస్యలు కూడా పరిష్కారం చేస్తారని అదేవిధంగా ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలని ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులను కల్పించాలని ములుగు జిల్లా( ఏఐఎస్ఎఫ్ ) కమిటీ డిమాండ్ చేస్తున్నారు. లేనియెడల ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున జిల్లా వ్యాప్తంగా అన్ని మండల కేంద్రాలలో ధర్నాలు నిర్వహిస్తామని వారు ప్రభుత్వానికి డిమాండ్ చేశారు



# అధికారులూ ఇదేమి తీరు!

సూళ్లూరుపేట మండలం నెర్రికాలువ గండి పూడ్చివేత పనుల్లో ఇరిగేషన్ అధికారుల తీరు విమర్శలకు తావిస్తోంది. లూథరిన్ చర్చి వైపు హడావిడిగా కాంక్రీట్ వాల్ నిర్మించిన అధికారులు.. నెర్రికాలువకు గండిపడిన చోట మాత్రం చెరువు మట్టిని తోలి చదును చేస్తున్నారు. జీఎన్‌టీ రోడ్డులోని లూ?థరన్ చర్చి వెనుకాలే ఉన్న నెర్రికాలువకు గతేడాది డిసెంబరులో కురిసిన వర్షాలకు భారీగండి పడింది. జనవరిలో తాత్కాలిక మరమ్మతుల కింద ఇసుక బస్తాలు వేశారు. గండిపడిన చోట పూడ్చేందుకు శాశ్వత కాంక్రీట్ వాల్ నిర్మాణం కోసం ప్రభుత్వం రూ.39 లక్షలు కేటాయించింది. కాలువకు గండిపడిన ప్రాంతంలో కాకుండా చర్చి వెనుకవైపు ఉన్న కట్టను తవ్వి అధికారుల సమక్షంలో కాంక్రీట్ వాల్ నిర్మాణం పూర్తి చేశారు. అధికారుల తీరుపై రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో గండిపడిన చోట కూడా కాంక్రీట్ వాల్ నిర్మిస్తామని అధికారులు రైతులకు నచ్చచెప్పే ప్రయత్నం చేశారు. ఇదే మాట ఎమ్మెల్యే విజయశ్రీకి కూడా చెప్పారు. కానీ, చర్చివైపు కాంక్రీట్‌వాల్ నిర్మాణం పూర్తి చేశారు. తర్వాత సమీపంలోని వాటంబేడు చెరువు నుంచి మట్టి తోలి నెర్రికాలువ గండిని పూడ్చి కేవలం మట్టితోనే పొర్లుకట్టను చదునుచేస్తున్నారు. పక్కనే కాళంగి నది ఉండడంతో పొర్లుకట్ట ఏమాత్రం బలహీనమైన మళ్లీ గండిపడే ప్రమాదం ఉంది. ఈ విషయాన్ని తెలుసుకున్న రైతులు ఇదేమని ప్రశ్నిస్తే సమయం లేదు ప్రస్తుతం తాత్కాలికంగా గండిని పూడ్చి పొర్లుకట్టకు మట్టితో చదును చేసి సాగునీళ్లు అందేలా చర్యలు తీసుకుంటామని అధికారులు తప్పించుకున్నారు. నెర్రికాలువ గండిపూడ్చేందుకు మంజూరైన నిధులను ఇలా బూడిదలోపోసిన పన్నీరుగా అధికారులు దుర్వినియోగం చేశారని రైతులు ఆగ్రహిస్తున్నారు. అసలు పొర్లుకట్టకు రైతుల సాగునీటికి ఉపయోగపడే చెరువుల నుంచి మట్టిని తరలించకూడదు. కానీ చెరువు మట్టిని ఎక్స్‌కవేటర్లతో తవ్వి లారీలకు నింపి నిత్యం తరలిస్తున్నారు. దీని వెనుక అధికార పార్టీకి చెందిన కొందరు నాయకుల హస్తం కూడా ఉన్నట్లు విమర్శలు వినిపిస్తున్నాయి. దీనిపై జిల్లా అధికారులు విచారించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.

## యువతరాన్ని క్రీడారంగంలో ముందుకు తీసుకువెళదాం



మణికొండ పల్లె వెలుగు 07: మణికొండ మునిసిపాలిటీ పరిధిలోని అల్కాపూర్ రోడ్డు నంబర్ 30 లో గల జయశంకర్ పార్కులో మణికొండ బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ సహకారంతో సెప్టెంబర్ 13 మరియు 14 న జనగామ జిల్లా జాఫర్గడ్ మండలం కునూరు లో జరుగ బోయే 44 వ ఇంటర్ డిస్ట్రిక్ట్ బాల్ బ్యాడ్మింటన్ మగపిల్లల మరియు ఆడపిల్లల టోర్నమెంట్లో సబ్ జూనియర్ ఆటగాళ్ళు ఆడడానికి గాను హైదరాబాద్ డిస్ట్రిక్ట్ బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో అధ్యక్షుడు టి మహేశ్వర్ రావు, ప్రధాన కార్యదర్శి మద్దిరెడ్డి శ్రీనివాస్ ప్రసాద్, కోశాధికారి గౌరీ శంకర్ మరియు స్థానిక ఏం బి బి ఏ ప్రధాన కార్యదర్శి వి శ్రీనివాస్, హరనాథ్ రెడ్డి, రమేశ్, రామిరెడ్డి, టీ శ్రీనివాస్ రావు, శాస్త్రి ల సమక్షంలో ఎన్నిక ప్రక్రియ చేయడం జరిగినదని ఏం బి బి ఏ ప్రధాన సలహాదారుడు అందె లక్ష్మణ్ రావు తెలియపరచారు.

